# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 2 | సంచిక : 215 | ఎడిటర్ : వి. శ్రీనివాసరావు | పేజీలు :8 | మంగళవారం 28 అక్టోబర్ 2025


## మొంథా తుఫాన్.. ఈదురు గాలులతో కూడిన

# భారీ వర్షం



- ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు
- మానవ ప్రయత్నంలో ఎలాంటి అలసత్వం కనిపించకూడదు
- కృష్ణా జిల్లాలో అతిభారీ వర్షాలకు అవకాశం
- పునరావాస కేంద్రాల్లో ఒక్కో కుటుంబానికి రూ. 3 వేలు నగదు
- 25 కిలోల బియ్యం, ఇతర నిత్యావసర వస్తువుల పంపిణీ
- జిల్లా కలెక్టర్లు, ఎస్పీల టెలీకాన్ఫరెన్స్ సీఎం చంద్రబాబు ఆదేశం

**అమరావతి**

మొంథా తుఫాన్ రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తోంది. కాకినాడ, విశాఖపట్నం, విజయనగరం, కోనసీమ డా. బీఆర్ అంబేద్కర్, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు, మిగిలిన జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని ఇప్పటికే వాతావరణ శాఖ అధికారులు వెల్లడించిన విషయం తెలిసిందే. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర అధికారులతో ముఖ్యమంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. అత్యవసర వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి. పునరావాస కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించాలి, నాణ్యమైన ఆహారాన్ని అందించాలి. పునరావాస కేంద్రాలకు ప్రత్యేకంగా ఇన్‌చార్జ్‌లను నియమించాలి. పునరావాస కేంద్రాల్లో ఒక్కో కుటుంబానికి రూ.3,000 చొప్పున నగదు, అలాగే 25 కేజీల బియ్యంతో సహా నిత్యావసరాల పంపిణీ. తాగునీటి సమస్య తలెత్తకుండా, ఎక్కడా కలుషితం కాకుండా చూసుకోవాలి. తుఫాను ప్రభావిత జిల్లాల్లో - మిగతా3లో



## తుఫాన్‌పై సీఎం చంద్రబాబుతో ఫోన్లో మాట్లాడిన ప్రధాని మోదీ

**రాష్ట్రానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ప్రధాని భరోసా**

**పీఎంవోతో సమన్వయ బాధ్యతలు మంత్రి లోకేష్‌కు అప్పగించిన సీఎం**

**అమరావతి**

మొంథా తుఫాన్ ప్రభావాన్ని, నెలకొన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరేలా రియల్ టైమ్‌లో సమాచారం అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి మంగళవారం ఉదయం నుంచి ప్రతీ గంటకూ తుఫాన్ బులిటెన్లు విడుదల చేస్తూ, అప్రమత్తం చేయాలని సూచించారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో మొంథా తుఫాన్ కారణంగా నెలకొన్న పరిస్థితులు, చేపట్టాల్సిన సహాయక చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. ఎక్కడా సమాచార పంపిణీ వ్యవస్థకు అంతరాయం కలగకుండా చూసుకోవాలని చెప్పారు. కమ్యూనికేషన్ వ్యవస్థను బలోపేతం చేసుకునేందుకు శాటిలైట్ ఫోన్లు వినియోగించాలని, మొబైల్ టవర్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తుఫాన్ ప్రభావం ఎక్కువ ఉండే 2,707 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. 110 మండలాల్లోని సచివాలయాల్లో 3,211 జెనరేటర్లను - మిగతా3లో



## భయభ్రాంతులకు ?

# గురిచేయొద్దు

- మొంథా తుపాను నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తి సన్నద్ధం
- తుపాను వార్తలపై సోషల్ మీడియా, డిజిటల్ మీడియా సంయమనం పాటించాలన్న అనిత
- తప్పుడు థంబ్‌నెయిల్స్‌తో ప్రజలను భయభ్రాంతులకు గురిచేయొద్దని స్పష్టం
- సంచలన హెడ్డింగులతో గందరగోళం సృష్టించడం చట్టవిరుద్ధమని వెల్లడి
- విపత్కర సమయంలో బాధ్యతగా వ్యవహరించాలని మీడియాకు హోంమంత్రి విజ్ఞప్తి


**అమరావతి:**

ఏపీకి మొంథా తుపాను ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉందని, సహాయక చర్యలకు సర్వసన్నద్ధంగా ఉందని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు వాస్తవ సమాచారాన్ని అందించాల్సిన బాధ్యత మీడియాపై ఉందని, ముఖ్యంగా సోషల్ మీడియా, డిజిటల్ మీడియా సంస్థలు సంయమనం పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సంచలనాల కోసం - మిగతా3లో

## ఈ సమయంలో

# ఇటువంటి ప్రచారాలా?

- మొంథా' తుపానుపై అసత్య ప్రచారాలు
- వదంతులు నమ్మవద్దని ప్రజలకు పవన్ కల్యాణ్ విజ్ఞప్తి
- కాకినాడలో వాతావరణం ప్రశాంతంగా ఉందని వెల్లడి
- రేపు రాష్ట్ర తీరాన్ని దాటనున్న మొంథా తుపాను
- అధికారిక సమాచారం కోసం కలెక్టర్, పోలీసు ఖాతాలను చూడాలని సూచన
- విపత్తు సమయంలో అప్రమత్తంగా ఉండాలని పిలుపు



**అమరావతి:**

ఆంధ్రప్రదేశ్‌ను 'మొంథా' తుపాను సమీపిస్తున్న వేళ, సోషల్ మీడియాలో వ్యాపిస్తున్న అసత్య ప్రచారాలపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విపత్తు సమయంలో ప్రజలను భయాందోళనలకు గురిచేసేలా తప్పుడు సమాచారం వ్యాప్తి చేయవద్దని ఆయన హెచ్చరించారు. రేపు రాత్రి మొంథా తుపాను రాష్ట్ర తీరాన్ని దాటనుందన్న నేపథ్యంలో, కాకినాడ పరిసర ప్రాంతాల్లో ఇప్పటికే తుపాను ప్రభావం తీవ్రంగా ఉందంటూ కొందరు ప్రచారం చేస్తున్నారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. అయితే, ఈ ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని, ప్రస్తుతం కాకినాడలో వాతావరణం ప్రశాంతంగానే ఉందని ఆయన స్పష్టం చేశారు. తుపాను పరిస్థితిపై వాస్తవ సమాచారం కోసం ప్రజలు ఆందోళన చెందవద్దని, కాకినాడ జిల్లా కలెక్టర్, కాకినాడ పోలీసుల అధికారిక సోషల్ మీడియా ఖాతాలను అనుసరించాలని సూచించారు. ఆయా ఖాతాల ద్వారా వెలువడే సమాచారం, సూచనలను పాటిస్తూ - మిగతా3లో




## 12 రాష్ట్రాలలో ఎస్ఐఆర్ రెండో దశను ప్రారంభిస్తాం

- కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్
- 1951నుంచి 2004 వరకు ఎనిమిది సార్లు ఎస్ఐఆర్ నిర్వహించారు
- 21ఏళ్ల తర్వాత మళ్లీ ఎస్ఐఆర్ విజయవంతంగా పూర్తి చేస్తున్నాం.
- బిహార్‌లో ఎస్ఐఆర్‌పై ఎవరు అభ్యంతరాలు చెప్పలేదు
- త్వరలో రెండో దశలో 12 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ నిర్వహిస్తాం.

## రైల్వే ప్రాజెక్టులపై

# స్పెషల్ ఫోకస్

- రైల్వే ప్రాజెక్టులపై సంబంధిత అధికారులకి కీలక సూచనలు
- ఏపీలో రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి తక్షణం చేపట్టాల్సిన చర్యలు, రైల్వేశాఖ దృష్టికి తీసుకెళ్లాల్సిన అంశాలపై చర్చించారు
- ప్రస్తుతం ఏపీలో పురోగతిలో ఉన్న రూ.33,630 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టుల పనులు చేపట్టాలి




## కొత్త సీజేఐగా సూర్యకాంత్



- తదుపరి సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ పేరును ప్రతిపాదించిన సీజేఐ బీఆర్ గవాయ్
- సుప్రీంకోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సూర్యకాంత్..
- 2001 మార్చిలో ఆయన సీనియర్ న్యాయవాదిగా నియమితులయ్యారు

## డిజిటల్ అరెస్ట్.. అత్యంత భయంకరమైన ముప్పు

- డిజిటల్ అరెస్టును ప్రజలకు ఉన్న అత్యంత భయంకరమైన ప్రమాదాల్లో ఒకటిగా
- ఇటువంటి వాటిని ఎదుర్కోవాలంటే సైబర్ నేరాలపై ప్రజలకు పోలీసులు సరైన అవగాహన కల్పించాలి
- పోలీసుల పట్ల ప్రజలకు భయం ఉండకూడదని, వారు తమకు రక్షణగా నిలుస్తారనే గౌరవం ఉండాలి
- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము



# కొత్త సీజేఐగా సూర్యకాంత్

**న్యూఢిల్లీ :** భారత సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా జస్టిస్ సూర్యకాంత్ పేరు ఖరారైంది. ప్రస్తుత సీజేఐ జస్టిస్ భూషణ్ ఆర్. గవాయ్.. తన వారసుడిగా జస్టిస్ సూర్యకాంత్ పేరును కేంద్ర ప్రభుత్వానికి సోమవారం సిఫారసు చేశారు. దీంతో దేశ 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ నియామకానికి మార్గం సుగమమైంది. జస్టిస్ గవాయ్ నవంబర్ 23న పదవీ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో తదుపరి సీజేఐ పేరును సూచించాలని కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ కోరిన మీదట జస్టిస్ గవాయ్ ఈ సిఫారసు చేశారు. సుప్రీంకోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సూర్యకాంత్.. నవంబర్ 24న నూతన సీజేఐగా ప్రమాణ స్వీకారం చేస్తారు. ఆయన 2027 ఫిబ్రవరి 9న పదవీ విరమణ చేసేంత వరకు, అంటే సుమారు 14 నెలల పాటు ఈ అత్యున్నత పదవిలో కొనసాగుతారు. 2025 మే నెలలో జస్టిస్ గవాయ్ 52వ సీజేఐగా బాధ్యతలు స్వీకరించారు. సంప్రదాయం ప్రకారం,



సీజేఐ పదవీ విరమణకు నెల రోజుల ముందు న్యాయ మంత్రిత్వ శాఖ తదుపరి వారసుడి పేరును సిఫారసు చేయాలని కోరుతుంది. మెమోరాండం ఆఫ్ ప్రొసీజర్ (ఎంఓపీ) ప్రకారం, సుప్రీంకోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తిని సీజేఐగా నియమిస్తారు. జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హర్యానాలోని ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. హిసార్‌లోని ప్రభుత్వ పోస్ట్ గ్రాడ్యుయేట్ కాలేజీ నుంచి 1981లో డిగ్రీ, రోహ్‌తక్‌లోని మహర్షి దయానంద్ యూనివర్సిటీ నుంచి 1984లో న్యాయశాస్త్రంలో పట్టా పొందారు. అదే ఏడాది హిసార్ జిల్లా కోర్టులో న్యాయవాదిగా తన ప్రాక్టీసును ప్రారంభించారు. 1985లో చండీగఢ్‌కు మారి పంజాబ్, హర్యానా హైకోర్టులో ప్రాక్టీస్ చేశారు. 2000 జులై 7న హర్యానా రాష్ట్రానికి అత్యంత పిన్న వయస్కుడైన అడ్వొకేట్ జనరల్‌గా రికార్డు సృష్టించారు. 2004 జనవరి 9న పంజాబ్, హర్యానా హైకోర్టుకు శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఆ తర్వాత 2018 అక్టోబర్ 5న హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. జస్టిస్ గవాయ్ సిఫారసుతో కేంద్ర ప్రభుత్వం త్వరలోనే జస్టిస్ సూర్యకాంత్ నియామకంపై అధికారిక నోటిఫికేషన్ జారీ చేయనుంది.

## ఢిల్లీలో కొనసాగుతున్న వాయు కాలుష్యం..

# ఆసుపత్రుల్లో పెరిగిన రోగుల సంఖ్య

దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకూ క్షీణిస్తోంది. గాలి నాణ్యత సూచీ ప్రమాదకరస్థాయిలో నమోదవుతోంది. సోమవారం ఉదయం ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతంలో వాయు నాణ్యత సూచిక 315గా నమోదైంది.
సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న డేటా ప్రకారం.. అశోక్ విహార్‌లో అత్యధికంగా ఏక్యూఐ 416గా నమోదైంది. ఆ తర్వాత గౌతమ్ పురి వద్ద 415, ఆనంద్ విహార్ వద్ద 366గా గాలి నాణ్యత సూచీ ఉంది. గణేశ్‌పూర్ వద్ద 318, జీటీబీ నగర్‌లో 302, కశ్మీర్ గేట్ ఐఎస్‌బీటీ ప్రాంతంలో 298, యమూర్ విహార్‌లో 287గా ఏక్యూఐ నమోదైంది. ఇవాళ ఢిల్లీలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 29ీ%జ-31ీజ%గా, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 17ీ%జ-19ీజ%గా నమోదయ్యే అవకాశం ఉందని అంచనా. రాత్రికి ఒకటి లేదా రెండు చోట్ల తేలికపాటి వర్షం పడే అవకాశం ఉందని ఢిల్లీ ఆర్ఎమ్‌సీ అంచనా వేసింది. తీవ్రమైన వాయుకాలుష్యంతో ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అనారోగ్యం బారిన పడుతున్నారు. ఢిల్లీ, నోయిడా, గురుగ్రామ్, ఫరీదాబాద్, ఘజియాబాద్‌లోని ఆసుపత్రుల్లో రోగుల సంఖ్య గణనీయంగా పెరిగింది. శ్వాసకోశ, ఛాతీలో నొప్పి, దగ్గు, గొంతు నొప్పి వంటి సమస్యలతో స్థానికులు ఆసుపత్రులకు వస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్‌కాస్టింగ్ అండ్ రిసెర్చ్ నివేదిక ప్రకారం.. గాలి నాణ్యత 447కు పడిపోవడం అంటే దాన్ని తీవ్ర వాయు కాలుష్యంగా పరిగణించవచ్చు. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 0-100 మధ్య ఉంటే గాలి నాణ్యత బాగా ఉండి, కాలుష్యం లేదని, %ూాు×% 100-200 మధ్య ఉంటే గాలి నాణ్యత మధ్యస్తంగా ఉందని అర్థం. ఇక %ూాు×% 200-300 మధ్య ఉంటే గాలి నాణ్యత



అధ్వాన్నంగా ఉందని, %ూాు×% 300-400 మధ్య ఉంటే గాలి నాణ్యత మరింత అధ్వాన్నంగా ఉందని, %ూాు×% 400-500 మధ్య ఉంటే కాలుష్యం తీవ్ర స్థాయిలో ఉందని అర్థం చేసుకోవచ్చు.

ఈ నెల 29న కృత్రిమ వర్షం

ఈ నెల 29న ఢిల్లీలో మొదటిసారిగా కృత్రిమ వర్షాన్ని కురిపించేందుకు ఏర్పాట్లు చేశామని సీఎం రేఖా గుప్తా వెల్లడించారు. బురాయ్‌లో ప్రయోగాత్మక పరీక్ష విజయవంతమైందన్నారు. ఐఐటీ-కాన్పూర్ సహకారంతో ఢిల్లీ ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రాజెక్ట్‌కు ఐఎండీ, ఐఐటీఎమ్-పుణె తోడ్పాటును అందిస్తున్నాయి. దీపావళి తర్వాత పొగ మంచు సీజన్‌లో కాలుష్య కణాలను తగ్గించడానికి వాయువ్య ఢిల్లీలో అయిదు చోట్ల ఈ కృత్రిమ వర్షం కురిపించనున్నారు. ఇందుకోసం డీజీసీపీ అనుమతి పొందారు. సిల్వర్ అయోడైడ్ లేదా సోడియం క్లోరైడ్ లాంటి పదార్థాలను మేఘాల్లోకి విడుదల చేయడం ద్వారా కృత్రిమ వర్షాన్ని కురిపిస్తారు. ఈ వర్షం కారణంగా రాజధాని ప్రాంతంలో గాలి నాణ్యత మెరుగుపడే అవకాశం ఉంది.

# పాక్-అఫ్ఘాన్ ఘర్షణలు.. శాంతి చర్చల్లో ప్రతిష్టంభన

సరిహద్దు వెంబడి ఉగ్రవాద చర్యలకు అడ్డుకట్ట వేసే లక్ష్యంతో పాకిస్థాన్-అఫ్గానిస్థాన్ ల మధ్య కొనసాగుతోన్న చర్చల్లో ప్రతిష్టంభన నెలకొంది. భద్రతాపరంగా కీలకమైన అంశాల్లో తాలిబన్ అసంబద్ధంగా వ్యవహరిస్తోందని పాక్ ఆరోపించింది. పాక్-అఫ్గాన్‌ల మధ్య దీర్ఘకాలిక శాంతి ఒప్పందం కోసం ఈ రెండు దేశాల మధ్య తుర్కియేలోని ఇస్తాంబుల్‌లో రెండోదశ చర్చలు ప్రారంభమైన సంగతి తెలిసిందే. అయితే ఇరువర్గాల మధ్య సంధి కుదరకపోవడంతో ఈ చర్చలు నిలిచిపోయినట్లు తెలుస్తోంది. ఇస్తాంబుల్‌లో ఈ చర్చలు జరుగుతోన్న సమయంలోనే పాక్-అఫ్గాన్ సరిహద్దు మరోసారి భగ్గుమంది. ఆదివారం చోటుచేసుకున్న ఘర్షణల్లో ఐదుగురు సైనికులు ప్రాణాలు కోల్పోయినట్లు పాక్ సైన్యం వెల్లడించింది. మరోవైపు అఫ్గాన్ సరిహద్దు నుంచి తమ దేశంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించిన 25 మంది ఉగ్రవాదులను కాల్చిచంపినట్లు పాక్ తెలిపింది. వారిలో నలుగురు ఆత్మాహుతి బాంబర్లు ఉన్నారని పేర్కొంది. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో ఈ చొరబాటు యత్నాలు జరిగాయని వివరించింది. వీటిని నిరోధించే లక్ష్యంతో జరిపిన ఆపరేషన్లలో భద్రతా దళాలు పెద్ద మొత్తంలో ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నాయి.

కరాచీ, లాహోర్‌లకు విమాన మార్గాల్లో పాక్ మార్పులు

ఈ చొరబాట్లతో ఉగ్రవాదాన్ని కట్టడి చేసే విషయంలో అఫ్గాన్



తీసుకుంటున్న చర్యలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పాక్ ఆరోపించింది. అయితే ఈ వ్యాఖ్యలపై తాలిబన్ ప్రభుత్వం నుంచి స్పందన రాలేదు. కాగా.. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తున్నారంటూ పాక్ చేస్తోన్న ఆరోపణలను అఫ్గాన్ ముందు నుంచి ఖండిస్తోంది. అలాగే తమ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించేలా పాక్ సైన్యం తీసుకుంటున్న చర్యలను తప్పుపట్టింది.

# రిసార్టులో కరూర్ బాధిత కుటుంబాలకు విజయ్ ఓదార్పు

తమిళ అగ్రనటుడు, టీవీకే అధినేత విజయ్ ఎట్టకేలకు కరూర్ బాధిత కుటుంబాలను కలుసుకున్నారు. సోమవారం మహాబలిపురంలోని ఓ రిసార్ట్‌లో వాళ్లను పరామర్శించి.. ఓదార్చి.. పరిహారం అందజేశారు. ఈ నేపథ్యంతో ఆ పరిసర ప్రాంతాల్లో గట్టి భద్రతను ఏర్పాటు చేశారు. కరూర్ తొక్కిసలాటకు నేటితో సరిగ్గా నెల రోజులు పూర్తైంది. సెప్టెంబర్ 27వ తేదీన టీవీకే ర్యాలీ సందర్భంగా తొక్కిసలాట జరిగి 41 మంది మరణించారు. ఈ ఘటన తీవ్ర విచారం వ్యక్తం చేసిన విజయ్.. బాధిత కుటుంబాలకు టీవీకే తరఫున పరిహారం కూడా ప్రకటించారు. అయితే అప్పటి నుంచి కరూర్ వెళ్లేందుకు ఆయనకు పోలీసుల నుంచి అనుమతి లభించడం లేదు. దీంతో.. దీంతో బాధిత కుటుంబాలనే



మహాబలిపురంలోని ఓ రిసార్ట్‌కు రప్పించారు. బాధిత కుటుంబాల కోసం రిసార్ట్‌లో టీవీకే పార్టీ 50 గదులను బుక్ చేసింది. వాళ్లందరినీ విడివిడిగా కలిసి విజయ్ పరిహారం అందిస్తున్నారు. కరూర్‌లో విజయ్ నిర్వహించిన ర్యాలీలో జరిగిన తొక్కిసలాట దేశవ్యాప్తంగా దిగ్భ్రాంతికి గురిచేసింది ఈ ఘటనకు సంబంధించి టీవీకేకు సంబంధించిన కొందరిని పోలీసులు అరెస్టు చేశారు. తొక్కిసలాట ఘటనలో కుట్రకోణం ఉందని ఆరోపిస్తూ.. స్వతంత్ర దర్యాప్తు కోరుతూ విజయ్ పార్టీ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించింది. దీన్ని తొలుత వ్యతిరేకించిన న్యాయస్థానం.. ఆ తర్వాత సిట్ దర్యాప్తునకు ఆదేశించింది. అటుపై సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సీబీఐ దర్యాప్తు చేస్తుండగా, రిటైర్డ్ సుప్రీం కోర్టు జడ్జి పర్యవేక్షణ కమిటీ ఆ దర్యాప్తును ఎప్పటికప్పుడు సమీక్షించనుంది. ప్రామాణిక నిర్వహణ విధాన నిబంధనలు రూపొందించేవరకు హైవేలపై ఏ రాజకీయ పార్టీ సభలకు పోలీసులు అనుమతివ్వరని తమిళనాడు ప్రభుత్వం ప్రకటించింది. వచ్చే ఏడాది తమిళనాడు అసెంబ్లీకి ఎన్నికలు జరగాల్సి ఉంది.

## 12 రాష్ట్రాలలో ఎస్ఐఆర్ రెండో దశను ప్రారంభిస్తాం




**న్యూఢిల్లీ:** దేశ వ్యాప్తంగా ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటిగ్రేటెడ్ రివిజన్ - ఎస్ఐఆర్) ఫేజ్‌వన్ విజయవంతంగా ముగిసిందని కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. సోమవారం(సెప్టెంబర్ 27) కేంద్రం ఎన్నికల సంఘం మీడియా సమావేశంలో ఎస్ఐఆర్ మాట్లాడారు. 1951నుంచి 2004 వరకు ఎనిమిది సార్లు ఎస్ఐఆర్ నిర్వహించారు. 21ఏళ్ల తర్వాత మళ్లీ ఎస్ఐఆర్ విజయవంతంగా పూర్తి చేస్తున్నాం. బిహార్‌లో 7.5కోట్ల మంది ఎస్ఐఆర్ విజయవంతంగా పూర్తయ్యింది. బిహార్‌లో ఎస్ఐఆర్‌పై ఎవరు అభ్యంతరాలు చెప్పలేదు. త్వరలో రెండో దశలో 12 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ నిర్వహిస్తాం. ఈరోజు అర్ధరాత్రి తర్వాత ఓటర్ల జాబితా లాక్ చేస్తాం. ప్రతి ఇంటికి మూడుసార్లు బిఎల్ఓ విజిట్ చేస్తారు. బీఎల్ఓ ఇచ్చే ఎన్యుమరేషన్ ఫాంలో వివరాలు నమోదు చేసి సంతకం చేయాలి. 2003లో ఎవరితో ఉన్నామని లింక్ వివరాలు నమోదు చేయాలి. ఎన్యుమరేషన్ ఫామ్‌లో మ్యాచింగ్ , లింకింగ్ ప్రధానం. ఎన్యుమరేషన్ ఫాం రిటర్న్ చేసిన వారినే ఓటర్ జాబితాలో నమోదు చేస్తారు. బూత్ లెవెల్ ఏజెంట్లు 50 ఫారంలు ఎన్నికల సంఘానికి అందజేయవచ్చు. అన్ని ఎన్యుమరేషన్ ఫారంలు వచ్చిన తర్వాత ముసాయిదా ఓటర్ జాబితా విడుదల చేస్తాం'అని తెలిపారు. ఇందులో భాగంగా నవంబర్ 4 నుంచి డిసెంబర్ 4 వరకు ఎస్ఐఆర్. డిసెంబర్ 9న ముసాయిదా జాబితా విడుదల. డిసెంబర్ 9 నుంచి 8 జనవరి వరకు అభ్యంతరాల స్వీకరణ. డిసెంబర్ 9 నుంచి జనవరి 31 వరకు హియరింగ్ ,వెరిఫికేషన్ ఫిబ్రవరి 7న ఓటర్ల తుది జాబితా విడుదల ఉంటుందని వెల్లడించారు.

## డిజిటల్ అరెస్ట్..అత్యంత భయంకరమైన ముప్పు



**ఢిల్లీ:** డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ నేరగాళ్లు ప్రజలను బెదిరింపులకు గురి చేస్తూ..భారీ మొత్తంలో డబ్బును కాజేస్తుండడంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆందోళన వ్యక్తం చేశారు. డిజిటల్ అరెస్టును ప్రజలకు ఉన్న అత్యంత భయంకరమైన ప్రమాదాల్లో ఒకటిగా పేర్కొన్నారు. ఇటువంటి వాటిని ఎదుర్కోవాలంటే సైబర్ నేరాలపై ప్రజలకు పోలీసులు సరైన అవగాహన కల్పించాలన్నారు. పోలీసుల పట్ల ప్రజలకు భయం ఉండకూడదని, వారు తమకు రక్షణగా నిలుస్తారనే గౌరవం ఉండాలని పేర్కొన్నారు. రాష్ట్రపతి భవన్‌లో ప్రొబేషనరీ ఐపీఎస్‌లను ఉద్దేశించి ప్రసంగించిన ముర్ము ఈ వ్యాఖ్యలు చేశారు. సైబర్ నేరగాళ్లు వీడియో కాల్స్ చేసి..తాము పోలీసులమని బెదిరిస్తారని.. తాము చెప్పినట్లు చేయకపోతే డిజిటల్ అరెస్టు చేస్తామని భయపెడతారని ద్రౌపదీ ముర్ము అన్నారు. ఇటువంటి సమయాల్లో ప్రజలు చాకచక్యంగా వ్యవహరించి పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ డిజిటల్ అరెస్టు ప్రభావం పోలీసు వ్యవస్థపైనా అధికంగా ఉంటుందన్నారు. సైబర్ నేరగాళ్లు పోలీసుల మాదిరి ప్రజలను నమ్మించి మోసం చేయడంతో.. అసలైన పోలీసులు ఎవరనే విషయాన్ని కూడా వారు గ్రహించలేకపోతారన్నారు. దీనిని నివారించాలంటే సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, పోలీసులు నూతన సాంకేతికతపైనా పట్టు సాధించాలని సూచించారు.

## 'దేశం పరువు తీశారు..' రాష్ట్రాలపై సుప్రీం కోర్టు ఆ?గ్రహం



వీధి కుక్కల వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. రాష్ట్రాలపై సోమవారం సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తమ ఉత్తర్వులను అమలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యాయని.. తద్వారా అంతర్జాతీయ స్థాయిలో దేశం పరువు తీశారంటూ తీవ్ర వ్యాఖ్యలే చేసింది. వీధి కుక్కల నియంత్రణకు ఆగస్టులో సుప్రీం కోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. షెల్టర్ల ఏర్పాటు అంశం పరిశీలన నేపథ్యంలో.. శునకాలను పట్టుకుని, శస్త్రచికిత్స చేసి, తిరిగి వదిలే విధానాన్ని అమలు చేయాలని ఆగష్టు నెలలో అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఆదేశించింది. ఈ మేరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలియజేస్తూ అఫిడవిట్లు దాఖలు చేయాలని రాష్ట్రాలకు సూచించింది. కానీ ఇప్పటివరకు పశ్చిమ బెంగాల్, తెలంగాణ, ఢిల్లీ ప్రభుత్వాలు మాత్రమే స్పందించాయి. అవి కూడా దీపావళి సెలవుల్లో అఫిడవిట్లు సమర్పించడంతో రికార్డుల్లో అధికారికంగా నమోదు కాలేదు. ఈ పరిణామంపై సోమవారం విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రెండు నెలలు గడిచినా, ఇంకా స్పందన లేదు. దీని అర్థం ఏంటి?. మీరు స్పందించకపోవడంతో.. ప్రపంచస్థాయిలో దేశం పరువును మీరే తీస్తున్నారు. ఇది సిగ్గు చేటు.. అంటూ రాష్ట్రాలపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో.. నవంబర్ 3న అన్ని రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలు వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని నోటీసులు జారీ చేసింది. అయితే.. తెలంగాణ, పశ్చిమ బెంగాల్ సీఎస్‌లకు మాత్రం మినహాయింపు ఇచ్చింది. తమ ఆదేశాల తర్వాత కూడా దేశవ్యాప్తంగా వీధి కుక్కల దాడుల ఘటనలు నమోదు చేసుకున్నాయని కోర్టు ఈ సందర్భంగా ప్రస్తావించింది. ప్రజల భద్రతను నిర్లక్ష్యం చేయడం సర్వసాధారణమైన విషయం కాదంటూ రాష్ట్రాలను ఉద్దేశించి కోర్టు స్పష్టం చేసింది. తాజా వ్యాఖ్యల నేపథ్యంతో.. వచ్చే సోమవారం జరిగే విచారణ కీలకంగా మారే అవకాశం కనిపిస్తోంది.

## లక్ష్మణ్ రెడ్డికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు(శుభోదయం న్యూస్):



పట్టణంలోని బి.పి అగ్రహారం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుదూరు.లక్ష్మణ్ రెడ్డి అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మణ్ రెడ్డి మృతి చాలా బాధాకరమని అన్నారు వాళ్ళ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వైఎస్ఆర్సిపి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో రత్నం రెడ్డి,ఆర్కార్డ్ శంకర్,ఆర్కార్డు ముత్తు,అడ్వకేట్ లక్ష్మీపతి, సాధన మున్నా రాయల్,స్వామి రెడ్డి భరత్ రెడ్డి,కంట ఉదయ్ కుమార్,కంచి గురవయ్య,బాల గౌడ్,జీవీకే రెడ్డి తదితరులు సంతాపం తెలియజేశారు.

## తుఫాన్ కారణంగా రైతులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు ఇస్తున్న ఎమ్మార్వో

ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం రిపోర్టర్ కిషోర్ బాబు(శుభోదయం న్యూస్):



జంగారెడ్డిగూడెం ఎర్ర కాలువ జలాశయం మరియు లక్కవరం చెరువులను పరిశీలించిన రెవెన్యూ అధికారి,వాతావరణ మార్పులతో మొథా తుఫాన్ కారణంగా పంట చేలో పాడి గేదెలు గమ్యస్థానాలకు తీసుకురావాలని రానున్న మూడు రోజులు పరిస్థితిని ఎదుర్కొనేందుకు రైతులందరూ సహకరించాలని రైతులతో మాట్లాడుతున్న జంగారెడ్డిగూడెం మండల రెవెన్యూ అధికారి స్లీవ్ జోజీ. మరియు ప్రజలందరూ రెవెన్యూ సూచనలు పాటించాలని తెలియజేయడం జరిగింది.

## బ్రహ్మంగారి మఠంలో మఠాధిపతి ఎంపిక కార్యచరణ ఏర్పాట్లు సర్వం సిద్ధం.

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):



బ్రహ్మంగారిమఠంలో అసిస్టెంట్ కమిషనర్ , దేవాదాయ శాఖ మల్లికార్జున ప్రసాద్ సి ఆర్ ఓ కార్యాలయం వద్ద క్యూ లైన్ ఏర్పాటు అభిప్రాయ సేకరణ ఎన్రోల్మెంట్ చేయించుకొని(ఆధార్ కార్డు తప్పనిసరి) నేరుగా కళ్యాణమండపం కి వెళ్ళాలి వినతి పత్రాన్ని దేవాదాయ శాఖ రీజనల్ జాయింట్ కమిషనర్ కి అందజేయాలి గుడి ప్రాంగణం అంతయు సీసీటీవీ ఫుటేజ్ డ్రోన్ కెమెరాలు తో నిఘా ఉంచబడుతుంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 150 మందికి పైగా పోలీసులతో భారీ బందోబస్తు అభిప్రాయ సేకరణ నిమిత్తము వచ్చినటువంటి భక్తులకు క్యూ లైన్ లో ప్రసాదము మరియు మధ్యాహ్నము భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగింది.

భక్తులకు మరియు శిష్యులకు క్యూలైన్లతోపాటు చలువపందిళ్లు ఏర్పాటు చేయడం జరిగింది. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉదయం 11 గంటలకు మొదలుకొని మధ్యాహ్నం 2 గంటల కి క్లోజ్ అవుతుంది. కావున ఈ సమయంలో మాత్రమే ఎన్రోల్ చేయించుకొని లోపలికి వెళ్ళాలి. మీరిస్తున్నటువంటి అర్జీతోపాటు ఆధార్ కార్డు జిరాక్స్ కచ్చితంగా జత చేయవలెను దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కడప ఓ ప్రకటనలో తెలియజేశారు.

## దేశాయి రెడ్డప్ప రెడ్డి మృతికి అనంత సంతాపం.

తనకల్లు , రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్):



ఉమ్మడి అనంతపురం జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ దేశాయి రెడ్డప్ప రెడ్డి మృతికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సంతాపం తెలియజేశారు. శ్రీసత్యసాయి జిల్లా తనకల్లు మండలం పరాకువాండ్లపల్లెలో సోమవారం రెడ్డప్ప రెడ్డి తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న అనంత వెంకటరామిరెడ్డి పరాకువాండ్లపల్లెకు చేరుకుని దేశాయి రెడ్డప్ప రెడ్డి పార్థివదేహానికి నివాళి అర్పించారు. అనంతతో పాటు మాజీ మంత్రి రఘువీరారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కడపల మోహన్ రెడ్డి, అత్తార్ చాంద్ బాషా, కదిరి మున్సిపల్ మాజీ చైర్మన్ రమేష్ రెడ్డి తదితరులు నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీలో ఉన్న దేశాయి రెడ్డప్ప రెడ్డి జెడ్పీ చైర్మన్‌గాను, ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్‌గానూ విశేష సేవలు అందించారని అనంత వెంకట రామిరెడ్డి అన్నారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధితో పాటు వెనుకబడిన కదిరి ప్రాంతంపై చెరగని ముద్రవేసుకున్నారని తెలిపారు. రైతాంగం సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ ముందుండేవారని అన్నారు. నైతిక విలువలతో రాజకీయాలు చేశారని, తమ కుటుంబానికి ఆత్మీయులని పేర్కొన్నారు. ఎంతో మంది రాజకీయ నాయకులకు దేశాయి రెడ్డప్ప రెడ్డి మార్గదర్శకులుగా నిలిచారని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతికలగాలని పేర్కొన్నారు.

## నాడు పరదాల ప్రభుత్వం-నేడు ప్రజా ప్రభుత్వం.

తనకల్లు ,రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్):




కదిరి పట్టణం ఆర్డీవో కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రారంభించిన ప్రజా పరిష్కార వేదిక కు విశేష స్పందన లభిస్తుంది. ప్రజాదర్బార్ కు కదిరి నియోజకవర్గం వ్యాప్తంగా ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. గత ప్రభుత్వంలో సమస్యలు చెప్పుకునేందుకు వచ్చిన వారిని బారికేడ్లతో నిలువరించి అనేక ఇబ్బందులకు గురిచేశారు. నేడు ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరిని నేరుగా కలిసి విజ్ఞప్తులను స్వీకరించడంతో పాటు ఆయా సమస్యల పరిష్కారానికి సిబ్బందికి ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్ శ్యాం ప్రసాద్ గారు, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ గారు,కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు గౌ శ్రీ కందికుంట వెంకటప్రసాద్ గారు ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఆర్డీవో వివిఎస్ శర్మగారు, కదిరి ఎమ్మార్వో, అన్ని డిపార్ట్మెంట్లకు చెందిన అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మాజీ జడ్పీ చైర్మన్ దేశాయి రెడ్డప్ప రెడ్డి మృతి

తనకల్లు, రిపోర్టర్ రవీంద్ర(శుభోదయం న్యూస్):



కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ జడ్పీ చైర్మన్, ఏ డి సి సి బ్యాంక్ చైర్మన్ గా పని చేసిన దేశాయి రెడ్డప్ప రెడ్డి ఇక లేరు. ఉదయం 11 గంటల సమయంలో తన స్వగ్రామమైన తనకల్లు మండలం పరాకు వాండ్ల పల్లెలో ఆయన తుది శ్వాస విడిచారు. ఆయన అంతక్రియలు రేపు జరుగుతాయని బంధు వర్గాలు తెలిపాయి.

## సీజనల్ లో వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):




బ్రహ్మంగారిమఠంలో ఆరోగ్య అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలో ర్యాలీ నిర్వహించి తగు సూచనలు ఇచ్చిన ఎన్.ఎస్.ఎస్ టీం

బ్రహ్మంగారిమఠంలోని స్థానిక శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్)వాలంటీర్ల ఆధ్వర్యంలో కళాశాల కరస్పాండ్ డా.డిఎల్ రవీంద్ర రెడ్డి,ఎం.డి ఎస్ కే వల్లి నిర్వహణలో ఎన్ఎస్ఎస్ అధికారులు వెంకట్రామిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ మండల పార్టీ చంద్రశేఖర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గురు స్వప్న ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ద్వారా స్పెషల్ క్యాంపు నిర్వహిస్తూ జంగంరాజు పల్లె పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు సీజన్లో వస్తున్న వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ప్రభుత్వ వైద్యశాల స్టాఫ్ నర్స్ విజయలక్ష్మి హాజరయ్యారు ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి వారు పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు సీజనల్ లో వస్తున్న వ్యాధులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాల్సిన నియమాల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో కలిసి కలిసి ర్యాలీగా నిర్వహిస్తూ తగు సలహాలను సూచనలను పాటించాలని తెలియజెప్పారు ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మాట్లాడుతూ యోగి వేమన విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంపును నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఈరోజు జంగంరాజుపల్లి పరిసర ప్రాంతాల్లో ప్రజలకు సీజనల్ లో వస్తున్నటువంటి వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని వర్షాలతో పరిసర ప్రాంతాలు మురికిని చేరిందని వాటిని నిల్వ వస్తే దోమల చేరి వ్యాధులు ప్రభలే అవకాశం ఉంది కనుక వాటిని శుభ్రం చేసుకొని ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఉష వీరలక్ష్మి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## మంథ తుఫాన్ ఈ జిల్లాలకు సెలవు పొడగింపు....

పెదపాడు మండలం, రిపోర్టర్ వన్నెకూటి నవీన్ (శుభోదయం న్యూస్):




ఏపీ తుఫాన్ నేపథ్యంలో ఏలూరు జిల్లా అధికారులు రేపు కూడా స్కూళ్లకు సెలవు ప్రకటించారు తీరం దాటే అవకాశం ఉందని ఈనెల 31 వరకు సెలవులు కొనసాగుతున్నాయి ఏలూరు జిల్లా ,కాకినాడ ,కోనసీమ, కృష్ణ ఎన్టీఆర్ ,గుంటూరు ,అనకాపల్లి విజయనగరం ,మన్యం, బాపట్ల ,అల్లూరిలో ఎల్లుండి వరకు హాలిడేస్ ఉమ్మడి కర్నూలు అనంతపురంలో ఎలాంటి సెలవులు ఇవ్వలేదు.

## నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

డాక్టర్ యల్లంపాటి.కోటేశ్వరబాబు శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్):



నిరుపేదలకు అండగా డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు ఆంధ్రశ్రీ అవార్డు గ్రహీత, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, ఆ అభాగ్యురాలికి అపన్నహస్తం అందించారు. శ్రీకాళహస్తి మండలంలోని వేలవేడు ఎస్సీ కాలనీకి చెందిన వృద్ధురాలు సవితమ్మ(65) ఒంటరిగా ఓ పూరిగుడిసెలో జీవనం సాగిస్తోంది. నెలనెలా వచ్చే ఫించనే ఆమెకు జీవనాధారం. ఈ నేపథ్యంలో కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు మట్టి గోడలు నాని పూరి గుడిసె కూలిపోయింది. తలదాచుకునే అవకాశం లేక సమీపంలోని ఓ మూత్రశాల గదిలో ఉంటూ బిక్కుబిక్కుమంటూ కాలం వెలదీస్తోంది. ఈ క్రమంలో దీనస్థితిని తెలుసుకుని చలించినపోయిన కోటేశ్వరబాబు తనవంతు సాయం అందించాలని సంకల్పించారు. అనుకున్నదే తడువుగా సోమవారం ఆ గ్రామానికి వెళ్లి ఆమె యొక్క యోగా క్షేమాలు తెలుసుకొని ఒక బియ్యం బస్తా, నెలరోజులకుపైగా సరిపోయే నిత్యావసర సరుకులతోపాటు కూరగాయలు ఆమెకు అందించారు. అలాగే పౌష్టిక విలువలతో కూడిన భోజనాన్ని అందించి ఖర్చులకు కొంత నగదును ఇచ్చారు. కూలిపోయిన ఇంటి పునర్నిర్మాణానికి తనవంతు సహకారం అందిస్తానని ఈ సందర్భంగా ఆ వృద్ధురాలికి అభయమిచ్చారు. గత 15 సంవత్సరాలకుపైగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకెళ్తున్న కోటేశ్వరబాబు దాతృత్వాన్ని పలువురు ప్రశంసించారు.

## ఎంఎస్ ధోనిని కలిసిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

శ్రీకాళహస్తి, శ్రీకాళహస్తి రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్):



టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ ని ఢిల్లీలో శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం ఎమ్మెల్యే ఆయనతో మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వర జ్ఞాన ప్రసూనాంబ స్వామి మహిమలను వివరించి స్వామి అమ్మవార్లను దర్శించుకోవాలని ఆహ్వానించారు.

## ప్రమాదకరమైన శిధిల భవనాలలో ప్రజలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలి

ఏలూరు జిల్లా, ప్రతినిధి ప్రసాద్(శుభోదయం న్యూస్):



అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సమీక్ష ఏలూరు, ప్రమాద కరమైన పరిస్థితిలో ఉన్న శిథిల భవనాలలో ప్రజలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి సోమవారం తుఫాన్ పరిస్థితిపై జిల్లా అధికారులు, నియోజకవర్గ, మండల, ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ తో కలిసి కలెక్టర్ వెట్రిసెల్వి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ తుఫాన్ కారణంగా ఒక్క ప్రాణ నష్టం జరగకుండా పటిష్టమైన ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారని, తుఫాన్ తీవ్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా శిథిలావస్థలో ప్రమాదకరమైన పరిస్థితిలో ఉన్న ఇళ్లలో ఉన్న ప్రజలను వెంటనే వారి బంధువుల ఇంటికి గాని, లేదా ప్రభుత్వం ఏర్పాటుచేసిన సహాయక శిబిరాలకు గాని తరలించాలన్నారు. తుఫాన్ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్త చర్యలపై ప్రతీ గ్రామ/వార్డ్ సచివాలయాలు పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. తుఫాన్ ప్రభావిత గ్రామాలలో తుఫాన్ సహాయక శిబిరాలు ఏర్పాటుచేసి, లోతట్టు ప్రాంతాల ప్రజలను వెంటనే సహాయక శిబిరాలకు తరలించాలన్నారు.

# విద్య వైద్య ఆరోగ్య సామజిక సేవల్లో జి బి యల్ యు కె ట్రస్ట్ అధ్యక్షులు డా. తరుణ్ కుమార్ యాదవ్





కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం (శుభోదయం న్యూస్):

సి. బెళగల్ మండల వ్యాప్తంగా జిల్లాపరిషత్ పాఠశాలల్లో గత వారం రోజులుగా శ్రీ గొల్ల బుడ్డన్న గారి లక్ష్మమ్మ – ఉదయ్ కుమార్ స్మారక సేవా సంస్థ ఆధ్వర్యంలో సుమారు 2000 మంది విద్యార్థులకు ఆధునిక పరికరాలతో కంటి పరీక్షలు నిర్వహించి సమస్యలు ఉన్న విద్యార్థులకు తదుపరి పరీక్షలకు కౌన్సిలింగ్ ఇచ్చి భవిష్యత్తులో మరిన్ని ఇబ్బందులు తలెత్తకుండా అవగాహన కల్పించారు. ఎంఈఓ ఆదాం భాషా ,సబ్ ఇన్స్పెక్టర్ పరమేష్ నాయక్ అతిధులుగా, హెచ్ ఎం ఇంచార్జి నాగలక్ష్మి ఆధ్వర్యంలో జరిగినది, ఈ కార్యక్రమంలో జి బి యల్ – యు కె సంస్థ వ్యవస్థాపకులు అడ్వకేట్ చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ పోషకాహార లోపాలు, జీవన శైలి మార్పులు, పిల్లలు పెద్దలలో అధిక సెల్ ఫోన్ వాడకం వల్ల కళ్ళు పొడిబారడం, తరుచూ రుద్దుకోవడం, జిల – నొవ్వ వంటి సమస్యలు చిన్న వయసులోనే వస్తుండడం పట్ల ఆందోళన వ్యక్తం చేసి వైద్యులు సూచించన విధంగా సత్వర నివారణ చర్యలు తీసుకోవాలని తల్లి తండ్రులకు ఉపాధ్యాయులకు పిలుపునిస్తూ సంస్థ మరిన్ని సాంఘిక సామజిక కార్యక్రమాలతో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోందని ఇలాంటి అవకాశం ఇచ్చిన డీఈవో శామ్యూల్ పాల్ కి, ప్రధానోపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. అధ్యక్షులు డా.తరుణ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ విద్య వైద్య ఆరోగ్య సామజిక రంగాల్లో సంస్థ చేపడుతోన్న వివిధ కార్యక్రమాలను, ప్రోత్సహకాలను వివరిస్తూ జిల్లాలో సి బెళగల్ మండలాన్ని ప్రతేక స్థాయిలో నిలబెట్టాలని విద్యార్థులకు పిలుపునిచ్చి మొన్న జరిగిన మెగా డీఎస్సీ సెలక్షన్లో అధిక స్థాయిలో ఉద్యోగాలు పొందినట్లే రాబోవు రోజుల్లో అన్ని స్థాయి ఉద్యాగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. డా. ప్రియాంక నేతృత్వంలో డా.భానుప్రకాష్, డా. శ్రావణి, డా.సృజన డా.హర్షిత, డా. శివకుమార్ అప్టోమెట్రిస్ట్ రాజేష్ రవి లు సదస్సులో సేవలు అందించినందుకు అభినందించారు. జి బి యల్ – యు కె సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను ప్రశంసిస్తూ సర్పంచ్ పాండు రంగన్న, సింగల్ విండో చైర్మన్ చిన్న తిమ్మప్ప, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో సంస్థ ముందుకు నడవాలని అందుకు తగిన సహకారం అందిస్తామని తెలిపి హర్షం వ్యక్తం చేసారు. సంస్థ ట్రస్టీ జయరాముడు, గౌరవ అధ్యక్షులు డా. శ్రీరాములు, ఉపాధ్యక్షులు డా.రామచంద్రుడు, వీరకుమార్, ప్రహ్లాదుడు, నరసింహుడు, వెంకటేష్, చాకలి బాలు, మండల నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు ఈకార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు అభినందించారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.**

కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం (శుభోదయం న్యూస్):



కర్నూలు జిల్లా ఎస్పీ కార్యాలయం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 135 ఫిర్యాదులు వచ్చినవి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ... జిల్లా ఎస్పీ. విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ ఆదేశించారు, కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ గారి క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకార్యక్రమంనిర్వహించారు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 135 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని**

1) కర్నూలులో విఆర్ ఓ ఉద్యోగం ఇప్పిస్తామని గోనెగండ్లకు చెందిన విశ్వనాథ్ రూ. 4 లక్షలు తీసుకొని మోసం చేశాడని ఉద్యోగం ఇప్పించలేదు, డబ్బులు తిరిగి ఇవ్వడం లేదని కర్నూలు, స్టాంటన్ పురం కు చెందిన రాచపూడి మనోజ్ ఫిర్యాదు చేశారు.

2) నంద్యాలలో అగ్రి కల్చర్ డిపార్ట్మెంట్ లో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి ఆకుల సురేంద్ర రూ. 3 లక్షల 10 వేలు తీసుకోని మోసం చేశాడని నందవరం మండలం, ముగతి గ్రామానికి చెందిన ఈడిగ భారతి ఫిర్యాదు చేశారు.

3) డబ్బులు ఇవ్వలేదు, కానీ డబ్బులు ఇచ్చిన్నట్లు రూ. 30 లక్షల కు ఇంటిని మార్ట్ గేజ్ డీడ్ డాక్యుమెంట్లు తయారు చేసి మోసాలకు పాల్పడుతున్న వారి పై చర్యలు తీసుకోవాలని కర్నూలు, శరీన్ నగర్ కు చెందిన మరియమ్మ ఫిర్యాదు చేశారు.

4) పొలంలోనికి రానివ్వకుండా దౌర్జన్యం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మిగనూరు మండలం , గార్లదిన్నె గ్రామానికి చెందిన ఆనంద్ ఫిర్యాదు చేశారు.

5) కెవి సుబ్బారెడ్డి కళాశాల అశోక ఇంజనీరింగ్ కళాశాల కు ఎదురుగా రైల్వే ట్రాక్ అవతల కొందరు ఆకతాయిలు మా పొలంలో చెట్ల కింద మద్యం సేవించి తర్వాత మద్యం సేవించిన ఖాళీ సీసాలను పొలంలో అక్కడే పడేస్తూ, పొలం పనులకు వచ్చిన కూలీలను బెదిరిస్తున్నారని కల్లూరు మండలం, పెద్దటేకూరు గ్రామానికి చెందిన ఎర్రమల ఫిర్యాదు చేశారు.

6) నా చిన్న కుమారుడు, కోడలు ఆస్తి గురించి గొడవలు పడి వృద్ధాప్యంలో నన్ను ఇబ్బందులకు గురి చేస్తున్నారని కర్నూల్ సంజీవగాంధీ నగర్ కు చెందిన రాములమ్మ ఫిర్యాదు చేశారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు.

ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా సిఐ లు పాల్గొన్నారు.

# కసాపురం దేవాలయాన్ని శ్రీశైలం స్థాయిలో అభివృద్ధి చేస్తామని డిప్యూటీ కమిషనర్ విజయ రాజు

గుంతకల్లు ప్రతినిధి, పల్లె రామాంజనేయులు (శుభోదయం న్యూస్):



కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధి కి శ్రీకారం చుట్టామని ముఖ్యంగా రాష్ట్రంలో ఉన్న 22 ప్రసిద్ధ దేవాలయాల్లో కసాపురం ముస్లిం నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవాలయం ఒకటని ఇంతవరకు అభివృద్ధికి నోచుకోలేక పోవడం ప్రస్తుతం ఈ దేవాలయాన్ని శ్రీశైలం అన్నవరం శ్రీకాళహస్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని డిప్యూటీ కమిషనర్ విజయ రాజు అన్నారు సోమవారం సాయంత్రం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేవాలయానికి సంవత్సరమాద యం 12 కోట్లని ఇందులో అభివృద్ధి చేసే స్థాయిలో లేకపోవడంతో సిబ్బంది జీతాలు తోపాటు 12 కోట్లు ఇక్కడే సరిపోతుందని అయితే కొద్ది మంది దాతల సహాయంతో తాము ఈ అభివృద్ధికి శ్రీకారం చుట్టామన్నారు ముఖ్యంగా శాసనసభ్యులు గుమ్మ నూరు జయరాం గారితో తాను చర్చించానని ఆయన ముందుకు వచ్చి అభివృద్ధికి తమ వంతు కృషి అందిస్తున్నారన్నారు ఇందులో భాగంగా భక్తులకు ఇబ్బంది కలక్కుండా సకల సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు గతంలో 20050 ముందే ఉచిత అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న వాళ్ళని తాము 1000 మందికి సరిపడేంత అన్నదాన సముదాయం నిర్మిస్తున్నామన్నారు దీంతోపాటు దేవాలయ నూతన భవనాలను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు వేదసాలను కూడా నిర్మిస్తున్నామని గోశాల కూడా ఓ దాత తనవంతు సహకారాన్ని అందిస్తున్నారు ఇలా దాతల తో పాటు ఇంకెవరైనా దాతలు ముందుకు వస్తే ఇంకా అభివృద్ధి అవకాశం ఉందన్నారు భక్తులకు విశాలమైన మరుగుదొడ్లు కూడా నిర్మిస్తున్నామన్నారు ఈనెల 31వ తేదీన గోపుర కలశ కార్యక్రమం ఉన్న దృష్ట్యా ఈ ఈ కార్యక్రమాన్ని పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొంటున్నారని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్త సుగుణమ్మ కూడా పాల్గొన్నారు

## సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించిన సిఐ నాగేంద్ర

తనకల్లు, రిపోర్టర్ రవీంద్ర ( శుభోదయం న్యూస్):



కదిరి రూరల్ సర్కిల్ సీఐ నాగేంద్ర మరియు తనకల్లు పోలీస్ స్టేషన్ ఎస్ఐ గోపి కలిసి తనకల్లు మండలంలోని చీకటిమనుపల్లి సరిహద్దు గ్రామాన్ని సందర్శించి గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు తుపాను ప్రభావం, మహిళలు మరియు చిన్నారులపై నేరాలు, రోడ్డు భద్రత, సైబర్ సెక్యూరిటీ, డయల్ 100/112 సేవల గురించి అవగాహన కల్పించారు.

## తుఫాను ప్రభావాన్ని తేలికగా తీసుకోకండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్

పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):



మొంథా తుఫాను ప్రభావాన్ని ప్రజలు తేలికగా తీసుకోకూడదని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్ సూచించారు. సోమవారం ఆయన పామూరు మండలంలోని రేణిమడుగు ఎస్టి కాలనీలో పర్యటించి పరిస్థితులను సమీక్షించారు.కాలనీవాసులతో సీఐ భీమా నాయక్ మాట్లాడుతూ తుఫాను కారణంగా వర్షాలు, గాలులు తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు బయటకు వెళ్లకూడదని హెచ్చరించారు. చెరువులు, కుంటలు, వాగులు వద్దకు చేపల వేటకు వెళ్లరాదని, అలాగే పుట్టగొడుగుల కోసం అడవులలోకి వెళ్లకూడదని సూచించారు. ప్రజలు ఇళ్లలోనే సురక్షితంగా ఉండి తుఫాను పూర్తయ్యే వరకు జాగ్రత్తలు పాటించాలని ఆయన తెలిపారు.అవసరమైతే తక్షణ సహాయం కోసం పామూరు పోలీస్ శాఖ ను సంప్రదించాలని తెలిపారు తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల కోసం పోలీస్ శాఖ వారు భోజన వసతి ఏర్పాట్లు చేసినట్లు ఆయన వివరించారు. ప్రజల భద్రతే తమ ప్రాధాన్యమని , ప్రజలు సూచనలు పాటించడం ద్వారా ఎలాంటి ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.తుఫాను సమయంలో విద్యుత్ తీగలు తెగిపోవడం, చెట్లు కూలడం, రహదారులపై జారుడు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని, అత్యవసర సందర్భాల్లో మాత్రమే బయటకు రావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## రాబోవు తుఫాను పట్ల భయపడొద్దు జాగ్రత్తగా ఉండండి

**జాతీయ అధ్యక్షులు ఉప్పాల మురళి గౌడ్**

బాపట్ల జిల్లా(శుభోదయం న్యూస్):



బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం బుద్దాము గ్రామంలో సమావేశం నిర్వహించారు, రాబోవు తుఫాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఉప్పాల మురళి గౌడ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తుఫాను ప్రభావం వచ్చే ఏరియాలో ప్రభుత్వం అధికారులు ముందస్తు జాగ్రత్తలు తెలియపరచడం చాలా మంచిదన్నారు, అదేవిధంగా పట్టణాల్లో మండల ప్రాంతాల్లో పంచాయతీల్లో సముద్రతీరమున నివసించు గ్రామాల్లో ప్రతి ఒక్కళ్ళు అప్రమత్తంగా ఉండాలని, పూరి పాకలు రేకుల షెడ్యూల్లో నివసించేవారు మరి మరి జాగ్రత్తలు పాటించాలని మనకు దగ్గరలో ఉన్న బిల్డింగుల్లో కానీ పంచాయతీలు పాఠశాలలు ఎక్కడ అందుబాటులో ఉంటే అక్కడ ఉండే విధంగా ఉండాలి అన్నారు, ప్రతి ఒక్క ఊర్లో అందరూ ఒకరికి ఒకరు సహకరించే విధంగా ఉండాలని ఎక్కడా కూడా బాధలో ఉన్నప్పుడు ప్రతి ఒక్క గ్రామంలో అందరూ సహకరించే దిశగా ప్రయాణం చేస్తారని ఆశిస్తూ తుఫాను ప్రభావం ముందస్తు మనకి తెలవడం ఉన్నతమైన వారు లేనివారికి సహకరించే ప్రయత్నం గట్టిగా చేస్తారని ఆశిస్తూ తెలియజేస్తున్న బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం నాయకులు,

## మొదటి కార్తీక సోమవారం సందర్భంగా భక్తులతో పోటెత్తిన శివాలయం

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):




బద్వేల్ పట్టణంలో శ్రీ రూప్రాంపేట శివాలయంలో కార్తీక మాసం పురస్కరించుకొని ఆలయాల్లో ఆలయ నిర్వాహకులు పూజలు నిర్వహించారు. మొదటి సోమవారం పురస్కరించుకుని భక్తులు ఆలయాలకు ప్రత్యేక పూజల న మహా లింగేశ్వర స్వామికి అభిషేకము లు అలంకరణలు, మహామంగళ హారతి, తీర్థ ప్రసాద వినియోగము నిర్వహించారు.భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామి వారిని దర్శించు కుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు కోలాటాలు,కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించారు.వచ్చిన భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ శంకర్ రెడ్డి గంగిరెడ్డి మొదలైన వారు పాల్గొన్నారు..

## ఎన్టీఆర్ టు ఎన్టీఆర్ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):



బద్వేల్ పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ మరియు రోడ్ సైడ్ ఉన్న వృద్ధులకు అనాధలకు ఎన్టీఆర్ టు ఎన్టీఆర్ యువసేన ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు ఎన్టీఆర్ ఫ్యాన్స్ మనోజ్ కొంకుల రవి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చాలా సంవత్సరాల నుండి చేస్తున్నామన్నారు ఇంకా ముందు కూడా ఇలాంటి మంచి కార్యక్రమాలు ఎన్టీఆర్ కోసం చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో రవి మనోజ్ రఫీ మహి మొదలైన వారు పాల్గొన్నారు..

## పొదుపు లక్ష్మి గ్రూపు గ్రామైక్య సంఘాలకు మరియు యామినేటర్లకు సమీక్ష సమావేశం

కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం(శుభోదయం న్యూస్):



సి బెళగల్ మండల ఐకెపి వెలుగు కార్యాలయంలో ఈరోజు పొదుపు లక్ష్మి గ్రూపు గ్రామైక్య సంఘ సభ్యులతో, యామినేటర్లకుతో నెలంతరి సమీక్ష సమావేశం వెలుగు ఏపిఎం రమేష్ నిర్వహించారు, ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పొదుపు లక్ష్మి గ్రూపు గ్రామీక సంఘాల సభ్యులు మరియు సీసీలు యామినేటర్లు వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రూపాయలు రికవరీ గురించి , పొదుపు లక్ష్మి గ్రూప్ సభ్యులు నెల నెల పొదుపు చేసుకుంటూ లోను చెల్లిస్తున్న విధానాల గురించి వివరించారు, బ్యాంకులో లోను తీసుకున్నవారు గాని మరియు వెలుగు కార్యాలయం శ్రీనిధి మరియు వడ్డీ లేని రుణాలు ఎలా చెల్లిస్తున్నారు ఎలా రికవరీ చేస్తున్నారు, పొదుపు లక్ష్మి గ్రూపు సభ్యులను సమావేశపరచి ప్రతి నెల వడ్డీ పడకుండా చెల్లింపు చేసే విధానము తెలియజేయలన్నారు మహిళలు ప్రతి ఒక్కరు ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు తోడ్పడాలన్నారు ప్రభుత్వము అందచేస్తున్న పథకాల గురించి తెలియజేయాలన్నారు, ఈ కార్యక్రమంలో మండలము లోని సీసీలు బుకీపరులు గ్రామైక సంఘ సభ్యులు వివో ఏ లు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలను పరిష్కరిస్తాం

కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం(శుభోదయం న్యూస్):



సి బెళగల్ మండల తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో మండల తహసిల్దార్ ఈ వెంకటలక్ష్మి సమావేశం నిర్వహించారు, అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజల నుండి రెవిన్యూ భూ సమస్యల నిమిత్తం ప్రజలు పోలకల్ రెవిన్యూ గ్రామము నుండి రెండు దరఖాస్తులు మరియు బ్రాహ్మణ దొడ్డి రెవిన్యూ గ్రామం నుండి రెండు దరఖాస్తులు వెబ్ ల్యాండ్ నమోదు చేయాలని దరఖాస్తులు వచ్చినవి మరియు ఇనగండ్ల గ్రామం నుండి ఒక దరఖాస్తు బిస్కెట్ రివ్యూ చేయాలని దరఖాస్తులు వచ్చినవి తెలియజేస్తూ వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా విచారించి సమస్యలను పరిష్కరిస్తామని తహసిల్దార్ ఈ వెంకటలక్ష్మి తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు మండల సర్వే పెద్దింటి నాగభూషణం,అగ్రికల్చర్ ఆఫీసర్ జి మల్లేష్ కుమార్, మరియు గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల అభివృద్ధి కార్యాలయంలో వి సీ ప్రోగ్రాంలో మండల అభివృద్ధి అధికారి రాణమ్మ డిప్యూటీ ఎంపీడీవో మహేశ్వరి, ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ గోనె నాయక్, ఉపాధి హామీ పథకం ఏపీవో రామన్న, ఐసిడిఎస్ సూపర్వైజర్ జరీనా భాను తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరులో ప్రజా ఫిర్యాదులు, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ ఎంపీ పుట్టా మహేష్ కుమార్

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్):




ఎంపీ క్యాంపు కార్యాలయంలో గ్రీవెన్స- ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, సమస్యలపై అధికారులతో మాట్లాడిన ఎంపీ- 50 లక్షలకు పైగా విలువైన సీఎంఆర్ఎ చెక్కులు పంపిణీ. ఏలూరు, ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ, జిల్లా అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళు తున్నామన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఏలూరులోని క్యాంపు కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించిన ఎంపీ వివిధ నియోజకవర్గలనుండి వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించారు. సమస్యలను సావధానంగా విన్న ఎంపీ తక్షణమే అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఆనంతరం వైద్యం చేయించుకుని ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న 68 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.50,15,862 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందించిన ఎంపీ, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక సమస్యలతో వైద్యం కోసం ఇబ్బందిపడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందించడానికి ఎప్పుడైనా సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఒకపక్క వర్షం పడుతున్నప్పటికీ, గ్రీవెన్స్ కోసం భారీగా తరలివచ్చిన ప్రజలతో ఎంపీ కార్యాలయం కిక్కిరిసిపోయింది.

## పలు ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి.

పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):




కోస్తా ఆంధ్రాలో ప్రముఖ పుణ్యక్షేత్రాలు అయినటువంటి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ర్యాలీ గ్రామం నందు వెలసి ఉన్న శ్రీ జగన్మోహిని కేశవ స్వామి దేవస్థానంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి కాకినాడ జిల్లా సామర్లకోట పంచారామ శ్రీ కుమార భీమేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి అనంతరం తూర్పుగోదావరి జిల్లాలో దక్షిణ కాశీగా పిలవబడే దాక్షారామంలో భీమేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల చేత ఆశీర్వచనం మరియు తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది.

## ప్రమాదపు అంచున పిల్లలు ఆటలు

నెల్లూరు జిల్లా, ప్రతినిధి శ్రీనివాసులు(శుభోదయం న్యూస్):



సైదాపురం మండలంలోని చాగణం హరిజనవాడలో గ్రామ ప్రజల అవసరాలకు నిర్మించిన మంచినీటి ట్యాంకు పైకి కొందరు విద్యార్థులు ఉదయం సాయంత్ర వేళల్లో ఎక్కి ఆటలాడుకుంటున్నారు అభం శుభం తెలియని ఈ విద్యార్థులు కాలుజారి ట్యాంకులో పడ్డ రక్షించే సమయానికే ప్రాణాలకు ప్రమాదం లేదా కాలుజారి కింద పడ్డ ప్రాణాలు గాలిలో కలిసి పోవాల్సిందే గ్రామస్తులు ఎంతసేపు మొత్తుకున్నా విద్యార్థులను నిలువరించలేక పోతున్నారు అధికారులు స్పందించి పిల్లల్ని ట్యాంకు పైకి ఎక్కడానికి ఉన్న మార్గాన్ని మూసివేయాల్సిందిగా గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## ఘనంగాశ్రీ మానసాదేవి కి కార్తీక మాస పూజలు

సిద్ధవటం మండల, విలేకరి జాకీర్ హుస్సేన్(శుభోదయం న్యూస్):



కడప చెన్నై జాతీయ రహదారి కనుమలోపల్లిలో వెలసిన శ్రీ మానసాదేవి ఆలయంలో కార్తీక సోమవారం పురస్కరించుకుని విశేష పూజలు జరిగాయి.ఆలయ ధర్మకర్త సిరిగళ్ళ లక్ష్మయ్య ఆధ్వర్యంలో అమ్మవారిని పుష్పమాలికలతో అత్యంత సుందరంగా అలంకరించారు అనంతరం ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.నూతనంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఆదివారం నిర్వహించారు.భక్తులు పెద్ద ఎత్తున విచ్చేసిస్వామి అమ్మవారిని దర్శించుకుని కాయకర్పూరం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

## మొంథా తుఫాన్ ఎఫెక్ట్ కారణంగా పట్టణ ప్రజలు అప్రమత్తంముగా ఉండాలని ఆదేశాలు ఇచ్చిన చైర్మన్

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం, రిపోర్టర్ కిషోర్ బాబు(శుభోదయం న్యూస్):



జంగారెడ్డిగూడెం మున్సిపల్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడం జరిగింది. ఈకార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ బత్తిన నాగలక్ష్మి, మాట్లాడుతూ పట్టణం లో ఉన్న భారీ హోర్డింగ్స్ తీసివేయాలని లోతట్టు ప్రాంతాలను అప్రమత్తం చేయాలని చెరువుల దగ్గర ఉన్న ప్రజల్ని పునరావాస కేంద్రాలకు మార్చాలని కమిషనర్కు ఏఈ కు శానిటేషన్ ఇన్స్పెక్టర్ ని టౌన్ ప్లానింగ్ వారిని ఆదేశించడం జరిగింది వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు కమిషనర్ కేవీ రమణ,అచ్చిరాజు, బత్తిన చిన్నా,తదితరులు పాల్గొన్నారు.

## మొంథ తుఫాన్ ఎదుర్కొనేందుకు విద్యుత్ అధికారులు సిద్ధం

ఏలూరు జిల్లా, ప్రతినిధి ప్రసాద్(శుభోదయం న్యూస్):



మంథా తుపాన్ ను ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలో భాగంగా చింతలపూడిలో విద్యుత్ శాఖ అధికారులు సిద్ధం అయ్యారు. జెసిబిలు, హైడ్రాలిక్ యంత్రాలు,ట్రాక్టర్లను ను సిద్ధంగా ఉంచామని, ప్రజలకు ఎలాంటి విపత్తు ఎదురైనా ఎదుర్కొనే ందుకు తాము సిద్దంగా ఉన్నట్లు విద్యుత్ శాఖ ఏఈ వెంకన్న తెలిపారు

## లీడ్ క్యాప్ మాజీ డైరెక్టర్ సొంగా సందీప్ ని సత్కరించిన మధు

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్(శుభోదయం న్యూస్):




గ్రేట్ఫుల్ గిఫ్ట్ సొసైటీ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆ సంస్థ వారు నిర్వహిస్తున్న కార్యక్రమాలకు సహకారం అందిస్తున్నందుకు మిత్రదీప్ ఫౌండేషన్ అధినేత, లిడ్ క్యాప్ మాజీ డైరెక్టర్ సొంగా సందీప్ ని ఈరోజు ఏలూరులో ఈరోజు చేపట్టిన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పిలిచి ఘనంగా సత్కరించిన సంస్థ నిర్వాహకుడు మధు , సామాజిక వేత్త, ఇరిగేషన్ డివిజనల్ ఇంజనీర్ దేవరకొండ వెంకటేశ్వర్లు ,దళిత నాయకులు పొలిమేర హరికృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో చెట్లు కింద గుడిసెలు వేస్కుని నివసిస్తున్న కుటుంబాలకు,వారి పిల్లలకు జీవన విధానం పై చక్కని అవగాహనా కల్పించి వారికీ కావాల్సిన నిత్యావసర వస్తువులు, పిల్లలకు బట్టలు, మహిళలకు చీరలు సంస్థ వారు అందించారు.

## ఇంటికి పెద్దకొడుకులా సహాయం అందిస్తున్న ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్.

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్):




ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం బయ్యన్నగూడెం గ్రామం చెందిన నాటకశాల నాగేశ్వరరావు, తోట శివరామకృష్ణ అనే ఇద్దరు వ్యక్తులు ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స చేయించుకోగా వారికి చింతలపూడి నియోజకవర్గ పరిశీలకులు మరియు పోలవరం మాజీ ఏఎంసీ చైర్మన్ పారేపల్లి రామారావు మరియు కొయ్యలగూడెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పారేపల్లి నరేష్ అభ్యర్థన మేరకు ఏలూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ పుట్ట మహేష్ కుమార్ ద్వారా నేడు సుమారు రెండు లక్షల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి శాంక్షన్ అవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు అరేటి యేసు బాబు, ఏలూరు జిల్లా టీఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి పారేపల్లి పవన్ కుమార్, తెలుగు యువత మల్లిపూడి చిట్టి బాబు, జనసేన నాయకులు బజారు తేజ తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్విజ్ కాంపిటీషన్

కర్నూలు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం(శుభోదయం న్యూస్):



సి.బెళగల్ మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నవంబర్ 25 రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల స్థాయి క్విజ్ కాంపిటీషన్ మండల స్థాయి క్విజ్ కాంపిటీషన్ వ్యాసరచన పోటీలు మండల విద్య అధికారి ఆద్దాం భాష ఆద్వర్యంలో విద్యార్థులకు “1857 నుండి 1947 వరకు జరిగిన జాతాయోధ్యమంపై క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ క్విజ్ కాంపిటీషన్ పోటీలో అంబేద్కర్ గురుకుల పాఠశాల పదవ తరగతికి చెందిన యస్. అరవిందు మొదటి స్థానం, వి విజయ్ కాంత్ రెండవ స్థానంలో గెలుపొంది, తాలూకాస్థాయికి ఎంపిక కావడం జరిగినది, వీరి పాపికపై మండల విద్యాధికారి అద్దాం భాష , అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ యు చింతలయ్య, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు నాగలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ స్టడీస్ ఉపాధ్యయులు యు ప్రదీప్ కుమార్ , డా పి.సోమేష్, వైస్ ప్రిన్సిపాల్ రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## మొంథా తుపాన్ సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండండి దక్కిలి మండలం తహసిల్దార్

వెంకటగిరి నియోజకవర్గం, ఇంచార్జ్ విసీ సుబ్బరాయుడు(శుభోదయం న్యూస్):




తిరుపతి జిల్లా దక్కిలి మండల తహసీల్దర్ యం. శ్రీనివాసులు మొంథా తుపాన్ సందర్భంగా ప్రజలను అప్రమత్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ “మొంథా “ తుఫాను ప్రభావం 27, 28, 29 తేదీలలో తిరుపతి జిల్లాకు కూడా ముప్పు ఉండడంతో మండలంలో ఎలాంటి ప్రాణ నష్టం కానీ, ఆస్తి నష్టం కానీ వాటిల్లే అవకాశం లేకుండా రెవిన్యూ యంత్రాంగం కట్టుదిట్టమైన సహాయక చర్యలు అందించేందుకు అప్రమత్తంగా ఉందని. “మొంథా”తుఫాన్ ప్రభావంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేస్తూ.. పలు హెచ్చరికలను కూడా జారీ చేశారు.తుపాను సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు. అత్యవసర సహాయ సమాచారం నిమిత్తం రెవిన్యూ కార్యాలయంలో 24 గంటలు పని చేసేలా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దక్కిలి మండల ప్రజలకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 996-347-4104 తెలియజేయాలనీ కోరారు.

## చలో హైదరాబాద్ నవంబర్ 1న దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బంధ్యయ్య

పరిగి రిపోర్టర్(శుభోదయం న్యూస్):



నవంబర్ 1న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సోమవారం దోమ మండల కేంద్రంలో సన్నాహక సమావేశం జరిగింది. సందర్భంగా దోమ మండల ఇంచార్జ్ బొంపల్లి వెంకటేష్ మాట్లాడుతూ సిజెఐ గవాయిపై జరిగిన దాడిని ఖండించారు. సిజెఐపై దాడి అంటే దళితులందరిపై దాడి జరిగినట్లే అని అన్నారు.ఈ కార్యక్రమంలో దోమ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బంధ్యయ్య, ఉపాధ్యక్షులు బొంపల్లి వెంకటేష్ దోమ మండల నాయకులు దస్తయ్య, విక్కీ రాములు,శేఖర్, టి శ్రీనివాస్., దస్తగిరి, నర్సింలు. కృష్ణయ్య, మహేష్,కృష్ణ,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు..

## తుఫాను ప్రభావంతో అధికారులు ముందస్తు చర్యలు

సిద్ధవటం మండల, విలేఖరి జాకీర్ హుస్సేన్(శుభోదయం న్యూస్):



తుఫాను ప్రభావం వల్ల గ్రామాలలోని గ్రామాలలో పూరి గుడిసెలలో రేకులు ఇళ్లలో ఉన్నవారు ఆయా గ్రామాలలోని పాఠశాలలలో ఉండేందుకు పునరావాసం ఏర్పాటు చేశామని ఎంపీడీవో పనిరాజకుమారి పేర్కొన్నారు. ముఖ్యంగా వృద్ధులు మాత్రం రెండు రోజులు ఎవరు బయటికి రాకుండా గృహాలలో ఉండాలన్నారు. సిద్ధవటం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పునరావాసం ఏర్పాటు చేసి వారికోసం వైద్య శిబిరాన్ని కూడా ఏర్పాటు చేసి అక్కడ ఉన్నవారికి భోజన వసతులు, మరుగుదొడ్ల త్రాగునీటి వసతులు మరికొన్ని సౌకర్యాలు, ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశా మనీ ఎంపీడీవో తెలిపారు. అలాగే సిద్ధవటం పెన్నా పరివాహక ప్రాంతంలో చేపలు పట్టే జాలర్లకు తహసిల్దార్ తిరుమల బాబు పెన్నా నదిలో ఎవరు దిగకూడదని వారందరినీ అవగాహన కల్పించారు. అలాగే నిత్య పూజ స్వామి ఆలయానికి వెళ్లే భక్తులకు కూడా అటవీ ప్రాంతంలో వంకలు వాగులు ఈపరితంగా నీరు వస్తున్నాయని వారిని కూడా అవగాహన కల్పించి శివాలయానికి వెళ్ళే ఏర్పాటు చేశారు.

# తూఫాన్ అప్రమత్తం కాజ్‌వేల వద్ద పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలన్న ఆదేశం

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్ ):



ఏలూరు తుఫాను సమయంలో ప్రజలు ఎవరు కాజు వేలు కలవర్టర్లు దాటకుండా పోలీస్ పి కెట్లు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి తుఫాన్ పర్యవేక్షణ జోనల్ ప్రత్యేక అధికారి ఆర్. పి . సిసోడియా అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లో సోమవారం జిల్లాలో తుఫాన్ ముందస్తు చర్యలపై ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి మరియు తుఫాన్ పర్యవేక్షణ జిల్లా ప్రత్యేక అధికారి కాంతిలాల్ దండే, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ లతో కలిసి ఆర్. పి . సిసోడియా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సిసోడియా మాట్లాడుతూ తుఫాన్ తీవ్రతపై రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి రాష్ట్రంలో ఎక్కడా ఎటువంటి నష్టం సంభవించకుండా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. తుఫాన్ మంగళవారం తీరం దాటే అవకాశం ఉన్నందున ఆరోజు తీవ్రమైన గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, తుఫాన్ కారణంగా జిల్లాలో ఎటువంటి ప్రాణ, ఆస్థి నష్టాలు సంభవించకుండా అధికారులు ముందస్తుగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు తుఫాన్ ప్రమాదం తొలగిపోయే వరకు వారికి కేటాయించిన ప్రదేశాలనే నివాసం ఉండి, తుఫాన్ ముందస్తు జాగ్రత్త చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. జిలాల్లో తుఫాన్ ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించిన ప్రాంతాలకు సంబంధించిన ప్రజలకు 82 సహాయక కేంద్రాలు ఏర్పాటుచేసేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుందని, కలిదిండి లో ఒక తుఫాన్ సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో శిధిలావస్థలో ఉన్న భవనాలు, పూరిళ్లలో ఉండే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రసవ సమయానికి దగ్గరలో ఉన్న గర్భిణీలను దగ్గరలోని పిహెచ్సి లకు తరలించాలన్నారు. తూఫాన్ సమయంలో నీటి ఉధృతి ఎక్కువగా ఉన్న సమయంలో ప్రమాదకరమైనవి గా గుర్తించిన కాజ్ వే లు, కల్వర్టులు ప్రజలెవ్వరూ దాటకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేయడంతోపాటు పోలీస్, రెవిన్యూ సిబ్బందితో పికెట్లు ఏర్పాటుచేయాలన్నారు. కల్వర్టులు, కాజ్ వే ల వద్ద నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మండల, గ్రామ స్థాయి అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన ప్రదేశాలకు వెంటనే చేరుకొని తుఫాన్ సహాయక చర్యలు ప్రారంభించాలన్నారు. తుఫాన్ సహాయక సిబ్బంది వద్ద టార్చ్ లైట్లు, రైన్ కోట్, సెల్ ఫోన్ చార్జర్ లను తమ వెంట సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. తుఫాన్ కారణంగా ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని, జెసిబిలు, చెట్లు కట్ చేసే యంత్రాలు, సిద్ధంగా ఉంచాల న్నారు. జిల్లాలో బలహీనంగా ఉన్న చేతులు, హోర్డింగ్లు, స్తంభాలను గుర్తించి కూల్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో తుఫాన్, తీవ్రగాలులు పై ప్రజలకు అవగాహన కల్పించి రానున్న మూడు రోజులపాటు ప్రజలు బయటకు రాకుండా అప్రమత్తం చేయాలనీ, ప్రజలు మూడు రోజులకు సరిపడా నిత్యావసర వస్తువులు, ఆహార ధాన్యాలు, త్రాగునీరు వంటివి ఉంచుకునేలా చూడాలన్నారు. ముఖ్యంగా జిల్లాలోని 11 లంక గ్రామాలు తుఫాన్ ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించామని, ఆయా గ్రామాలలో ఆహారం, వైద్య, త్రాగునీరుకి సమస్య లేకుండా చూడాలన్నారు. తుఫాన్ సహాయక కేంద్రాలలో భోజన, వసతి, వైద్య సదుపాయాలు ఉండేలా చూడాలని, సహాయక కేంద్రానికి వచ్చే మార్గం సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. తుఫాన్ అనంతరం త్రాగునీరు కలుషితం కాకుండా చూడాలని, అంటువ్యాధులు ప్రబలకుండా పూర్తి పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాల న్నారు. ఐటిడిఏ పి ఓ రాములు నాయక్, జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్ , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తుఫాను ముప్పు, సహాయ చర్యలపై సమీక్షా సమావేశం

**హాజరైన ఎంపీ పుట్టా మహేష్ కుమార్**

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్ ):




వచ్చే రెండు రోజులు తుఫాన్ తీవ్రత, అప్రమత్తంగా ఉండండి.ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఏలూరు, రాష్ట్రానికి ‘మొంథా’ తుఫాను ముప్పు పొంచివున్న నేపథ్యంలో జిల్లాలో అధికారులు అంతా అప్రమత్తంగా ఉండాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. ఏలూరు కలెక్టరేట్ లో తుఫాన్ పరిస్థితిపై జరిగిన సమీక్షా సమావేశంలో ఎంపీ పాల్గొన్నారు. ఆనంతరం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసిన ఎంపీ.. తుఫాన్ ప్రభావంతో ఇప్పటికే భారీ వర్షాలు మొదలయ్యాయని, మంగళవారం తుఫాన్ మరింత తీవ్ర ప్రభావం చూపించనుందని ఐఎండీ హెచ్చరికలు ఇచ్చినందున ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం వాటిళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. ముఖ్యంగా కొల్లేరు, ఉప్పుటేరు తీర గ్రామాలపై మరింత దృష్టి పెట్టాలని, శుద్ధి చేసిన తాగునీరు, పాలు, పాల పొడి, అత్యవసర మైన మందులు, ఆహార సరఫరా అందించేందుకు ఏర్పాట్లు చేయాలని ఎంపీ సూచించారు. ఆర్ అండ్ బీ, జలవనరులు, అగ్నిమాపక, రెవెన్యూ, పోలీస్, విద్యుత్ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ అత్యవసర సహాయక చర్యలు చేపట్టాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. పరిస్థితులను గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారు నిరంతరం సమీక్షిస్తున్నారని, వాతావరణ శాఖ, ఆర్ టి జి ఎస్ నుంచి వచ్చే సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు కూడా అధికారుల సూచనలు పాటించాలని కోరారు. తుపాను ప్రభావంతో వచ్చే రెండు రోజులు తీవ్రమైన గాలులు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఆ సమయంలో అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దని, పాత భవనాలు, చెట్లు, విద్యుత్ వైర్స్, స్తంభాల కింద నిలబడకూడదని ప్రజలను కోరారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. అత్యవసరం అయితే ఏలూరు కలెక్టరేట్ వద్ద కంట్రోల్ రూమ్ నెంబర్ 1800-233-1077, 94910 41419 ఫోన్ నెంబర్ల లేదా ఏలూరు ఎంపీ క్యాంపు కార్యాలయ నంబర్స్ ౦91 96181 94377, ౦91 98855 19299 కు ఎవరైనా కాల్ చేయవచ్చని ఎంపీ తెలిపారు.

# శివనామస్మరణంతో మారుమ్రోగిన శైవ క్షేత్రాలు





సిద్ధవటం మండల, విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్):

కార్తీక మాసం పురస్కరించుకుని మండలంలోని శైవ క్షేత్రాలు శివనామస్మరణంతో మారుమ్రోగాయి.నిత్య పూజయ్య స్వామి కోన కపర్థీశ్వర స్వామి కోన, జ్యోతి సిద్దేశ్వర స్వామి ఆలయం, కనుమలోపల్లి నీలకంఠేశ్వర స్వామి ఆలయాల్లో ఆలయ నిర్వాహకులు పూజలు నిర్వహించారు.మొదటి సోమవారం పురస్కరించుకుని భక్తులు ఆలయాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. కనుమలోపల్లిలోని శ్రీ ఉమాదేవి సహిత నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో (పంచమ షష్టి) సోమవారము ఉదయం : గం? 5-00 లకు ద్వాదశి జ్యోతిర్లింగాలకు అష్టోత్తర (108) శివలింగములకు మరియు మహా లింగేశ్వర స్వామికి అభిషేకములు అలంకరణలు, మంత్రపుష్పం మహామంగళ హారతి, తీర్థ ప్రసాద వినియోగము నిర్వహించారు.భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు కోలాటాలు, కార్తీక దీపాలు వెలిగించి మ్రొక్కులు చెల్లించారు.వచ్చిన భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకుడు సోమా బాబు,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వర్షాల కారణంగా తడిచిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):



రైతే రాజు అని రైతే దేశానికి వెన్నెముక అని అది ఒకప్పటి మాట. నేడు రైతులు కూలీలుగా మారారు. రైతుల వెన్నుముక విరిగింది. అని మాజీ పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి అన్నారు.ఈనాడు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక వేసిన పంటలు సరిగా పండక రైతులు అప్పుల పాలు అవుతున్నారు. ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఈ సంవత్సరం రైతుల పండించిన ఏ పంటకు పొగాకు. మిర్చి. ఉల్లి. టమోటో. పసుపు. మామిడి. చిని. వరి ధాన్యానికి. గిట్టుబాటు లేక రైతుల అవస్థలు పడుతున్నారు. ఒక రైతు ఒక ఎకరానికి సాగు చేసే దానికి ఖర్చు 40,000. అవుతుంది. యూరియా బ్లాక్ మార్కెట్ లో రైతులు కొనడం జరిగిందని. అయితే ఇప్పుడు పంటలు సరిగా పండ క . పండిన పంట గిట్టుబాటు ధర లేక అధిక వర్షాలతో పండిన పంటను. కోయలేక. అలాగే వదిలే వదిలేయలేక కేవలం ఒక ఎకరాకు 10000 మాత్రమే రావటం వరి కోత మిషన్ కు ఒక గంటకు.3200. రూపాయలు ఖర్చు పెట్టడం పట్టల .ఖర్చు .ధాన్యం తోలే ఖర్చు. పోను రైతుకు మిగిలేది ఏమీ లేదని రైతులు వాపోతున్నారు. గత ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వమే గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేయడం జరిగిందని ప్రతి రైతుకు ప్రభుత్వమే ఇన్సూరెన్స్ కట్టడం జరిగిందని. ఇప్పుడు ఈ ప్రభుత్వం .ఆ విధంగా చేయడం లేదని. ఎన్నికలకు ముందు ప్రతి రైతుకు ఒకేసారి 20 వేల రూపాయలు రైతుల అకౌంట్లో వేస్తానని చెప్పి మొదటి సంవత్సరం ఏమి వేయకుండా రెండవ సంవత్సరం కేవలం 5000 రూపాయలు మాత్రమే రైతులకు వేయడం జరిగింది అని. చెప్పిన మాటను ఈ ప్రభుత్వం రైతులకు నెరవేర్చలేదని. చంద్రబాబు ఎప్పుడు సీఎం అయినా. అతివృష్టి లేక అనావృష్టి వస్తుందని గతంలో ఆయన మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసినప్పుడు ఇదే విధంగా జరిగేదని ఇప్పుడు ప్రజలందరూ భావిస్తున్నారని . కావున ప్రభుత్వం వాస్తవ పరిస్థితులను గుర్తించి రైతులను ఆదుకోవాలని. చాలామంది రైతులకు ఈ క్రాఫింగ్ తెలియక చేసుకోలేదని. కావున నష్టపోయిన రైతులందరికీ సర్వే చేసి నష్టపరిహారం వెంటనే ఇచ్చే విధంగా ఏర్పాటు చేయాలని నాగార్జున రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

# బిసి కళాశాల హాస్టల్ సమస్యలపై డిబిసిడబ్ల్యూఓకి వినతిపత్రం

ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):


బద్వేలు నియోజకవర్గం లోని పోరుమామిల్ల బీసీ కళాశాల హాస్టల్ విద్యార్థుల సమస్యలపై బద్వేలు పట్టణంలోని బీసీ హాస్టల్లో సందర్శనకు వచ్చిన కడప జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి గారికి అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ కడప జిల్లా అధ్యక్షులు పెద్దుల్లపల్లి ప్రభాకర్ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...,.. బద్వేలు నియోజకవర్గంలోని పోరుమామిళ్ల పట్టణంలో బిసి కళాశాల హాస్టలులో విద్యార్థులకు మెనూ సక్రమంగా ఇవ్వడం లేదని హాస్టల్ తెరచి ఐదు నెలల పూర్తవుతున్న కేవలం రెండు, మూడు సార్లు మాత్రమే గుడ్లు విద్యార్థులకు ఇచ్చారని చికెన్ కూడా తగిన మోతాదులో విద్యార్థులకు ఇవ్వడం లేదని ఆయన అన్నారు. హాస్టల్లో వంట మనిషిగా పనిచేస్తున్న వ్యక్తి విద్యార్థులను బెదిరిస్తూ మేము ఏది పెడితే అది తినాలి అంటూ బెదిరిస్తున్నారు. వాచ్మెన్‌గా ఉండాల్సిన వ్యక్తి అసిస్టెంట్ ని పెట్టి అతను కూడా విద్యార్థులను వారికి ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడుతూ విద్యార్థులను నీచంగా చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. హాస్టల్లో ఫ్యాన్లు సక్రమంగా పనిచేయడం లేదని అదేవిధంగా విద్యార్థుల నిద్రించే చోట లెటిన్ రూమ్ శుభ్రంగా లేదని బాత్రూములు దరిద్రంగా ఉన్నాయని వీటిని శుభ్రపరచడంలో వర్కర్లు సక్రమంగా పనిచేయడం లేదని ఆయన పేర్కొన్నారు. హాస్టల్లో మెనూ బోర్డు లేదని అడిగితే మేము పెట్టిందే తినాలి అని విద్యార్థులకు ఆంక్షలు విధిస్తున్నారని ఆయన తెలిపారు. ఇంత జరుగుతున్న ఇన్చార్జిగా కొనసాగుతున్న వార్డెన్ హరికృష్ణ కేవలం ఒకటి రెండు రోజులు మాత్రమే హాస్టల్కు వస్తూ వార్డను సరిగా పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. వార్డెన్ నిర్లక్ష్యం వల్లనే వర్కర్లు విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని సక్రమంగా మెనూ ఇవ్వడం లేదని సరిగా పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. తప్పనిసరిగా మెనూ ప్రకారం విద్యార్థులకు భోజన వసతి కల్పించాలని అదేవిధంగా వారంలో మూడు రోజులు గుడ్డు రెండు రోజులు చికెను తగిన మోతాదులో విద్యార్థులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు విద్యార్థుల పట్ల వర్కర్ల అనుచిత ధోరణి మంచిది కాదని దీనిపై జిల్లా బీసీడబ్ల్యూ చర్యలు తీసుకోవాలని అదేవిధంగా విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు విద్యార్థులకు పెట్టాల్సిన మెనూ మింగేసిన వార్డెన్ హరికృష్ణ ను విధుల నుంచి తొలగించి ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేసిన వార్డెన్ హరికృష్ణపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, ఈయనపై గతంలో కూడా ఆరోపణలు ఉన్నాయని వీటన్నిటిని పరిశీలనలో పెట్టి వార్డెన్ హరికృష్ణ ను విధుల నుండి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేసి విద్యార్థులకు అండగా




ఉంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సమితీ సభ్యులు సుజన్ కుమార్ పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ ప్రభావంతో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ నాగరత్నం (శుభోదయం న్యూస్):



సి బెలగల్ మండలంలోని మండల వ్యవసాయ కార్యాలయం నందు గ్రామ వ్యవసాయ సహాయకు లకు వ్యవసాయ అధికారి జి .మల్లేష్ కుమార్ మొంథా తుఫాన్ ప్రభావం తో రానున్న మూడు రోజులలో వర్షం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని తెలి యజేశారు. కావున రైతు సోదరులు ఎవరు కూడా పంట పొలాలు కోతలు నిర్వహించకుండా ఉండాలని తెలిపారు. కోత కోసిన ధాన్యాన్ని తడవకుండా టార్పలిన్ ల సహాయం తో కప్పి ఉంచుకోవాలని తెలిపారు. రాగల 12 గంటలలో తుఫాన్ గా మారే అవకాశం ఉందని కావున ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండా లని తెలియజేశారు. ఈ విషయాన్ని రైతులకు తెలియజేయాలని గ్రామ వ్యవసాయ ఉద్యానవన అధికారులకు ,ఎంపీఈఓ లకు తెలిపారు. ముఖ్యంగా పత్తి తీత పనులను నిలుపుకోవాలని తెలిపారు. ప్రస్తుతం పత్తి పంటలో మరియు కంది పంటలలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా తీసివేయాలని తెలియజేశారు. అదేవిధంగా వరి పంటలు తీసుకోవాల్సినటువంటి జాగ్రత్తలను రైతులకు తెలియజేయాలని తెలిపారు. మొక్కజొన్న పంట పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం పూత, గింజ పడే దశలో ఉంది కాబట్టి రైతులు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో కింద కనబరిచిన 8341305863 టోల్ ఫ్రీ నెంబర్ కు డయల్ చేయవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఏఈవోలు మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

## రాబోవు తుఫాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి పునరావాస కేంద్రాలకు వెళ్ళాలి

బాపట్ల(శుభోదయం న్యూస్):



బాపట్ల జిల్లా కర్లపాలెం మండ లం:ప్రభుత్వ హెచ్చరికల ను పాటిస్తూ లోతట్టు ప్రాంతాల్లో ఉన్నవారు పునరావస కేంద్రాలకు వెళ్లాలని కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇనకొల్లు పోలీసురావు అన్నారు, సోమవారం ఆయన, రెడ్ క్రాస్ ప్రతినిధులు మండల పరిధిలో ఉన్నలోతట్టు ప్రాంతాలలో సందర్శించి వారిని సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారికి ఆహార పదార్థాలు అందించారు. మరియు ఆయన మాట్లాడుతూ ఈ రెండు రోజులు ప్రజలు ప్రయాణాలు చేయవద్దని ఆహార పదార్థాలు, త్రాగునీటిని జాగ్రత్తపరచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధి మందపాటి పరమానంద కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభాలు తీగలు ట్రాన్స్‌ఫార్మర్లు సమీపంలోకి వెళ్ళకండి డక్కిలి విద్యుత్ శాఖ

వెంకటగిరి నియోజకవర్గం, ఇన్చార్జి వీసీ సుబ్బరాయుడు(శుభోదయం న్యూస్):



తిరుపతి జిల్లా డక్కిలి మండలం వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం రాబోయే రెండు రోజులలో తుఫాన్ ప్రభావం ఉండే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో బలమైన గాలులు, భారీ వర్షాలు సంభవించవచ్చునని భావించి డక్కిలి విద్యుత్ శాఖ ప్రజలకు ముందస్తు హెచ్చరిక జారీ చేసింది.తుఫాన్ సమయంలో విద్యుత్ లైన్లు, స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతినే అవకాశం ఉన్నందున విద్యుత్ సరఫరాలో తాత్కాలిక అంతరాయాలు కలగవచ్చు. ప్రజలు ఈ సమయంలో విద్యుత్ స్తంభాలు, తీగలు లేదా ట్రాన్స్‌ఫార్మర్ల సమీపంలోకి వెళ్లకూడదు ఎక్కడైనా తీగలు తెగి పడినట్లు గమనించినట్లయితే వాటిని తాకకుండా వెంటనే డక్కిలి విద్యుత్ కార్యాలయానికి (9440814288) సమాచారం ఇవ్వవలసిందిగా కోరుతున్నాం. మొబైల్ ఫోన్లు బ్యాటరీ టార్చ్‌లను ముందుగానే ఛార్జ్‌లో ఉంచుకోవాలి. తుఫాన్ ప్రభావం సమయంలో అవసరమైతే ప్రజల భద్రత కోసం విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిపివేయబడవచ్చు. విద్యుత్ శాఖ సిబ్బంది ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తూ, తుఫాన్ తగ్గిన వెంటనే మరమ్మతు పనులు చేపట్టి విద్యుత్ సరఫరా పునరుద్ధరించడానికి సిద్ధంగా ఉన్నారు. ప్రజలు సహకరించవలసిందిగా డక్కిలి విద్యుత్ శాఖ అధికారి అసిస్టెంట్ ఇంజనీర్,ఏ పి ఎస్ పి డి సి ఎల్ విజ్ఞప్తి చేశారు.

## మోపూరు నాగరాజు కుటుంబాన్ని పరామర్శించిన నేదురుమల్లి

వెంకటగిరి నియోజకవర్గం, ఇన్చార్జి వీసీ సుబ్బరాయుడు(శుభోదయం న్యూస్):




తిరుపతి జిల్లా వెంకటగిరి నియోజకవర్గం వైయస్సార్సీపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి సోమవారం రోజు వెంకటగిరి రూరల్ మండలం పెట్లూరు గ్రామ పంచాయతీ బోరెడుగుంట ఎస్టి కాలనీ కి చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్త మోపురు నాగరాజు గతవారం మరణించినారని తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వారి వెంట రూరల్ మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## మొంథా తుఫాన్, ముప్పు పొంచి ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచనలు కొండ్రెడ్డి కిషోర్

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం, రిపోర్టర్ కిషోర్ బాబు(శుభోదయం న్యూస్):




జంగారెడ్డిగూడెం లో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రింట్ అండ్ మీడియా సమావే శంలో 'మొంథా' తుఫాను ముప్పు పొంచివున్న నేపథ్యం లో పట్టణంలో అధికారులు అంతా అప్రమత్తంగా ఉండా లని తుఫాన్ ప్రభావంతో ఇప్పటికే భారీ వర్షాలు మొదలయ్యాయని, మంగళవారం తుఫాన్ మరింత తీవ్ర ప్రభావం చూపించనుందని ఐ.ఎం.డీ హెచ్చరికలు ఇచ్చినందున ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను కోరారు. పట్టణంలో లోతట్టు ప్రాంతాలపై మరింత దృష్టి పెట్టాలని,అత్యవసర మైన మందులు, ఆహార సరఫరా అందించేందుకు ప్రభుత్వ అధికారులను ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆర్ అండ్ బీ,జలవనరులు అగ్నిమాపక, రెవెన్యూ, పోలీస్, విద్యుత్ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ అత్యవసర సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. పరిస్థితులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం సమీక్షిస్తున్నారని, వాతావరణ శాఖ, ర్ టీ జీ స్,నుంచి వచ్చే సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారూ. ప్రజలు కూడా అధికారుల సూచనలు పాటించాలని కోరారు. తుపాను ప్రభావంతో వచ్చే రెండు రోజులు తీవ్రమైన గాలులు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఆ సమయంలో అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దని, పాత భవనాలు, చెట్లు, విద్యుత్ వైర్స్, స్తంభాల కింద నిలబడకూడదని ప్రజలను కోరారు.అలాగే ప్రతి వార్డుల్లో స్థానిక ప్రజలకు ఏ అవసరమైనా తక్షణమే సహాయ సహకారాలు అందించాలని కూటమి నాయకులను, వార్డు అధ్యక్ష,కార్యదర్శులను కోరారు.అత్యవసరం అయితే రెవెన్యూసెక ఏర్పాటు చేసిన 9652742434 ప్రభుత్వ టోల్ ఫ్రీ నంబర్ కి తెలియజేయాలని పట్టణ అధ్యక్షులు తెలియజేశారు.అన్నారు.



# సూర్య-46 మూవీలోకి స్టార్ బ్యూటీ ఎంట్రీ

స్టార్ హీరో సూర్య, డైరెక్టర్ ఆర్.జే. బాలాజీ కాంబినేషన్‌లో వస్తున్న లేటెస్ట్ మూవీ 'కరుప్పు'. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న ఈ చిత్రం వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రాబోతున్నది. ఇక దీంతో పాటు తెలుగులో వెంకీ అట్లూరి దర్శకత్వంలో మరో మూవీ చేయబోతున్న విషయం తెలిసిందే. 'సూర్య-46'అనే వర్కింట్ టైటిల్‌తో రూపొందుతోన్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్‌పై నాగవంశీ నిర్మిస్తున్నారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ సినిమాకు జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. వచ్చే ఏడాది షూటింగ్ స్టార్ట్ కాబోతున్న ఈ చిత్రంలో తాజాగా ఓ స్టార్ బ్యూటీ కూడా యాడ్ అయినట్లు ఇచ్చారు మేకర్స్. ఇందులో రవీన్ టండన్ కూడా భాగం కాబోతున్నట్లు తెలుపుతూ.. 'ఎవర్ గ్రీన్ రవీన్ టండన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు. ాబతీఱఝ46 లోకి మిమ్మల్ని చేర్చుకున్నందుకు చాలా సంతోషంగా ఉంది. మీతో ముందు ముందు ఉండబోయే అద్భుతమైన ప్రయాణం కోసం వేచి చూస్తున్నాము' అని తెలిపారు.

# నయనతారకు మరో ఆఫర్!



నందమూరి బాలయ్య ఏడాదికి రెండు సినిమాలు చేసుకుంటూ ముందుకు దూసుకు వెళ్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం అఖండ 2 సినిమాతో ఫుల్ బిజీగా ఉన్న నందమూరి బాలయ్య, మరో నెలలో కొత్త సినిమా ప్రారంభించనున్నారు.గోపీచంద్ మలినేనితో మరో సినిమా తీసేందుకు బాలయ్య సిద్ధమయ్యారు. 111 అనే వర్కింగ్ టైటిల్ తో వస్తున్న ఈ సినిమా నవంబర్ ఏడో తేదీన పూజా కార్యక్రమాలతో షూటింగ్ ప్రారంభించుకోబోతున్నట్లు టాక్. ఇప్పటికే బాలయ్య-గోపీచంద్ మలినేని కాంబినేషన్ లో వీరసింహారెడ్డి సినిమా వచ్చి సక్సెస్ అయింది. దీంతో మరోసారి గోపీచంద్ కు ఛాన్స్ ఇచ్చాడు నందమూరి బాలయ్య. ఇక ఈసారి మాస్ యాక్షన్ అంశాలతో పాటు రెండు కాలాలకు సంబంధించిన హిస్టారికల్ కథను గోపీచంద్ మలినేని సిద్ధం చేశాడట. టైం ట్రావెల్ లాంటి కథ అని చెబుతున్నారు. ఇందులో కూడా నందమూరి బాలయ్య డబుల్ రోల్ లో కనిపించే ఛాన్సులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇలాంటి నేపథ్యంలో ఈ సినిమా నుంచి మరో గాసిప్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ మూవీలో నయనతార హీరోయిన్ గా ఫైనల్ అయినట్లు చెబుతున్నారు. ఇప్పటికే బాలయ్యతో నయనతార చాలా అనే సినిమాలు తీశారు. హిస్టారికల్ కథ కావడంతో బాలయ్య సరసన నయనతార అయితేనే కరెక్ట్ గా ఉంటుందని గోపీచంద్ ఈ నిర్ణయం తీసుకున్నాడట. రెమ్యూనరేషన్ ఎంతైనా ఇచ్చేందుకు చిత్ర బృందం సిద్ధం అయిందని టాక్ వినిపిస్తోంది.



# పరిచయం నుంచి పరిణయం వరకు..

విష్ణు విశాల్ నటిస్తున్న ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'ఆర్యన్'. ప్రవీణ్ కె దర్శకత్వంలో విష్ణు విశాల్ స్టూడియోజ్, శుభ్రా, ఆర్యన్ రమేష్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇటీవల విడుదలైన టీజర్, ట్రైలర్ మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఫస్ట్ సింగిల్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ఇప్పుడు మేకర్స్ 'పరిచయమే..' సాంగ్ రిలీజ్. జిబ్రాన్ ఈ సాంగ్‌ని బ్యూటీఫుల్ లవ్ మెలోడీగా కంపోజ్ చేశారు. సామ్రాట్ అందించిన లిరిక్స్ అందర్నీ అలరిస్తున్నాయి. జిబ్రాన్, అభివి, భృత్త వోకల్స్ లవ్లీ ఫీల్‌ని యాడ్ చేశాయి. ఈ సాంగ్‌లో లీడ్ పెయిర్ జర్నీ హత్తుకునేలా ఉంది. సెల్వరాఘవన్, శ్రద్ధా శ్రీనాథ్, మానస చౌదరి కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో విష్ణు విశాల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తున్నారు. సాయి రోనక్, తారక్ పొన్నప్ప, మాల పార్వతి, అవినాష్, అభిషేక్ జోసెఫ్ జార్జ్ సహాయక పాత్రల్లో నటిస్తున్నారు. విష్ణు విశాల్ 'ఎఫ్ఐఆర్' చిత్రానికి దర్శకత్వం వహించిన మను ఆనంద్ ఈ చిత్రానికి సహ రచయితగా పనిచేశారు. 'ఆర్యన్' ఈనెల 31న విడుదల కానుంది.



# ఇంటిమేట్ సీన్స్.. అలాంటి రోల్స్‌కు నో

## ధన్య బాలకృష్ణన్

తెలుగులో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి ధన్య బాలకృష్ణన్ హీరోయిన్‌గా మాత్రమే కాదు.. క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా పలు డిఫరెంట్ రోల్స్‌తో అభిమానులను మెప్పించింది. ప్రస్తుతం ధన్య హీరోయిన్‌గా కృష్ణ లీల అనే మూవీతో ప్రేక్షకుల ముందుకు రానుంది. దేవన్ హీరోగా వస్తోన్న ఈ మూవీ ట్రైలర్ రిలీజైంది. ఈ సందర్భంగా ఈవెంట్‌కు హాజరైన ధన్య బాలకృష్ణన్ తన కెరీర్, అవకాశాలపై ఆసక్తికర కామెంట్స్ చేసింది. తన కెరీర్ ప్రారంభంలో చాలా ఫీలయ్యేదాన్ని ధన్య బాలకృష్ణన్ తెలిపింది. నేను తీసుకున్న కొన్ని నిర్ణయాల వల్ల చాలా అవకాశాలు కోల్పోయానని పేర్కొంది. గ్లామరస్ రోల్స్‌కు నేను పెట్టుకున్న నిబంధనలే కారణమని తెలిపింది. ఇంటిమేట్ సీన్స్ చేయాల్సిన రోల్స్ ఉంటే కూడా నో చెప్పేదాన్ని అని వెల్లడించింది. ఒక మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చి ఇండస్ట్రీలో ఈ స్థాయిలో ఉన్నానంటే చాలా గర్వంగా ఉందన్నారు. చిన్న చిన్న పాత్రలు చేస్తూ నాకు హీరోయిన్ ఛాన్సులు వచ్చాయంటే నా సక్సెస్ కారణమన్నారు. నా ఫ్యామిలీని ఒప్పించి మరి ఇండస్ట్రీలోకి వచ్చానని ధన్య బాలకృష్ణన్ వెల్లడించారు. కాగా.. ధన్య బాలకృష్ణన్ తాజాగా నటించిన చిత్రం కృష్ణ లీల. దేవన్ స్వీయ దర్శకత్వంలో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. తిరిగొచ్చిన కాలం.. అనేది ఈ మూవీకి ట్యాగ్‌లైన్. ఈ సినిమాను మహాసేన్ విజువల్స్ బ్యానర్‌లో జ్యోత్స్న నిర్మిస్తున్నారు.



# తొలి భారతీయ సూపర్ షీ సినిమా

"శుక్ర', 'మాటరాని మౌనమిది', 'ఏ మాస్టర్ పీస్' వంటి డిఫరెంట్ సినిమాలతో మూవీ లవర్స్ దృష్టిని ఆకట్టుకుంటున్న దర్శకుడు పూర్వాజ్ 'కిల్లర్' అనే సై-ఫై యాక్షన్ థ్రిల్లర్ మూవీని రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో ఆయన హీరోగా నటిస్తుండటం విశేషం. జ్యోతి పూర్వజ్ హీరోయిన్‌గా కనిపించనున్న ఈ చిత్రంలో విశాల్ రాజ్, దశరథ, చందూ, గౌతమ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఉర్వీష్ పూర్వజ్ సమర్పణలో ఏయు అండ్ ఐ, మెర్జ్ ఎక్స్ ఆర్ సంస్థతో కలిసి థింక్ సినిమా బ్యానర్ పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పూర్వాజ్ ప్రజయ్ కామత్, ఎ.పద్మనాభరెడ్డి కొలాబ్రేషన్‌లో నిర్మాణమవుతున్న రెండవ చిత్రమిది. ఆదివారం ఈ మూవీ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు తుది దశకు చేరుకుంటున్నట్లు మేకర్స్ తెలిపారు. ఇండియా ఫస్ట్ సూపర్ షీ మూవీగా ప్రేక్షకుల్లో ఆసక్తి రేపుతోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన గ్లింప్స్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. మైథాలజీ, సైన్స్ ఫిక్షన్, సూపర్ హీరో..ఇలాంటి ఎలిమెంట్స్‌తో ఈ సినిమా ఆద్యంతం ఆసక్తికరంగా రూపొందుతోంది. త్వరలోనే ఈ సినిమా రిలీజ్ డేట్‌ను మేకర్స్ అనౌన్స్ చేయబోతున్నారు.